01ATP10_01ATP10.qxd 11-06-2024 AM 12:21 Page 1




అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

మంగళవారం 11 జూన్ 2024 పేజీలు : 04


# నిశ్శబ్ద సునామీలో వైసిపి కొట్టుకుపోయింది

## - ఏపిలో తొలి అన్న క్యాంటీన్ ప్రారంభించిన ఎమ్మెల్యే బాలయ్య

హిందూపురం, జూన్ 10 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్‌లో ప్రజలు నిశ్శబ్ద సునామీ సృష్టించారని అందులో వైసిపి కొట్టుకుపోయిందని స్థానిక ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ అభివర్ణించారు. తన జన్మదినం సందర్భంగా సోమవారం వివిధ కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. ఎన్‌టిఆర్ ఆరోగ్య రథాన్ని ప్రారంభించిన అనంతరం రాష్ట్రంలో తొలి అన్న క్యాంటీన్‌ను పునఃప్రారంభించారు. ఈ సందర్భంగా అక్కడ వృద్ధులకు స్వయంగా బాలకృష్ణ అన్నం, మిఠాయిలు తినిపించారు. ఈ సందర్భంగా బాలయ్య మాట్లాడుతూ రాష్ట్రాన్ని అభివృద్ధి బాటన నడిపించే సమయం ఆసన్నమైందని చంద్రబాబు పాలనలో రాష్ట్రం దేశానికి ఆదర్శంగా నిలుస్తుందన్నారు.

అనంతరం జెవిఎస్ ప్యాలెస్‌లో వేలాది మంది అభిమానుల మధ్య ఏర్పాటు చేసిన భారీ కేక్‌ను కట్ చేశారు. జై బాలయ్య నినాదాలతో ఆ పరిసర ప్రాంతాలు మారుమ్రోగాయి. నియోజకవర్గం వ్యాప్తంగా పార్టీ శ్రేణులు పెద్దసంఖ్యలో తరలివచ్చారు.



వృద్ధురాలికి అన్నం తినిపిస్తున్న బాలయ్య

## చంద్రబాబు, భువనేశ్వరి, లోకేష్‌ని కలిసిన

# పరిటాల సునీత, శ్రీరామ్‌లు



చంద్రబాబు, భువనేశ్వరి, లోకేష్‌ని కలిసిన పరిటాల సునీత, శ్రీరామ్‌లు



: నారా చంద్రబాబునాయుడును సన్మానిస్తున్న పరిటాల సునీత, శ్రీరామ్‌లు



నారా భువనేశ్వరికి పూల బొకేను అందజేస్తున్న పరిటాల సునీత, శ్రీ రామ్‌లు

అనంతపురం, జూన్ 10 ప్రభాతవార్త బ్యూరో

రాప్తాడు నియోజకవర్గం లాంటి సమస్యాత్మక ప్రాంతంలో ఎన్నో ఆటు పోట్లు ఎదుర్కొని మంచి విజయం సాధించారని, టిడిపి అధినేత కాబోయే ముఖ్యమంత్రి చంద్రబాబు పరిటాల సునీతను అభినందించారు. కరకట్ట వద్ద నివాసంలో చంద్రబాబు, భువనేశ్వరి, లోకేష్‌లను వేర్వేరుగా మాజీ మంత్రి, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, ధర్మవరం ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్‌లు కలిశారు. పుష్పగుచ్చాలు అందజేసి తమకు సహకరించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఎన్ని ఇబ్బందులు ఎదురైనా నియోజకవర్గంలో మంచి మెజార్టీ సాధించారని అభినందించారు. పార్టీ కోసం కష్టపడిన ప్రతి కార్యకర్తకు న్యాయం చేద్దామన్నారు. చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి పరిటాల సునీతను ఎంతో ఆప్యాయంగా పలకరించారు. క్షేమ సమాచారాలను అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల్లో బాగా కష్టపడి విజయం సాధించారని భువనేశ్వరి అభినందించారు.

# అధిక ధరలకు వస్తువులను విక్రయించరాదు

## - ఎంఆర్‌పి కంటే అధిక ధరకు విక్రయిస్తే చర్యలు తీసుకోవాలి

## - జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

అనంతపురం కలెక్టరేట్, జూన్ 10 ప్రభాతవార్త

ఎంఆర్‌పి కన్నా అధిక ధరలకు వస్తువులను విక్రయించరాదని, ఎంఆర్‌పి కన్నా అధిక ధరలకు వస్తువులను విక్రయిస్తే చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో లీగల్ మెట్రాలజీ శాఖపై జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ముద్రించిన ఎంఆర్‌పి కన్నా అధిక ధరలకు వస్తువులను విక్రయించకుండా డెకాయ్ ఆపరేషన్‌లు చేయాలన్నారు. అనంతపురం, కళ్యాణదుర్గం, తాడిపత్రి, తదితర అన్ని బస్టాండ్లలో పెన్న అహోబిలం తదితర ఆలయాల్లో ఎప్పటికప్పుడు తనిఖీలు చేపట్టాలని, ఎంఆర్‌పి కన్నా అధిక ధరలకు వస్తువులను విక్రయిస్తున్నట్లు తేలితే చర్యలు తీసుకోవాలన్నారు. ఇప్పటికే వసూలు చేస్తున్న అపరాధ రుసుమును మరింత పెంచాలన్నారు. అధిక ధరలకు వస్తువులు విక్రయించడంపై లీగల్ మెట్రాలజీ శాఖ కింద అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ప్రతినెలా యాక్షన్ ప్రణాళికలను రూపొందించి సంబంధిత రిపోర్టులను అందించాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ బొల్లిపల్లి వినూత్న, లీగల్ మెట్రాలజీ అసిస్టెంట్ కంట్రోలర్ పి.సుధాకర్, ఇన్‌స్పెక్టర్ మహమ్మద్‌గౌస్ పాల్గొన్నారు.



మాట్లాడుతునన‌జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

# కార్యకర్తలే ముఖ్యం..! కనిపించని ప్రాముఖ్యం..!

## ః పంచుడేనా..పెంచుడేది అంటున్న కార్యకర్తలు

## - కార్యకర్తలే కీలకం..దెబ్బతీసిన వాలకం

తాడిపత్రి, జూన్10, ప్రభాతవార్తః

ఃవైయస్ జగన్ అమలుచేసిన సంక్షేమ పథకాలను, సిద్ధం సభలకు వస్తున్న ప్రభంజనాన్ని, మేమంతా సిద్ధం సభలకు తరలివస్తున్న జనాన్ని, సర్వేలను చూసి యాడికి మండలానికి చెందిన ఓ వైకాపా కార్యకర్త 2024 ఎన్నికల్లో తమ పార్టీ తప్పనిసరిగా అధికారంలోకి వస్తుందనే నమ్మకంతో పదేళ్లుగా ఎలాంటి ఆదాయ మార్గం దక్కలేదని రూ. 16 లక్షలు పందెం కాశాడు. ఆ సొమ్మును తమ అత్తగారింటిలో ఉంచాడు. ఇంతలో తన భార్య మృతి చెందడంతో తానే కారణమనే అపోహతో అత్తగారు సదరు సొమ్మును ఇవ్వలేదు. ఫలితాలు వెలువడ్డాక పందెం సొమ్మును చెల్లించడానికి సొంతింటిని విక్రయించాల్సి వచ్చింది. ఇది ఒక ఉదాహరణ మాత్రమే. ఇలా ఆర్థికంగా నష్టపోయిన కార్యకర్తలు, పార్టీ అండగా ఉంటుందిలే అని ప్రత్యర్థులతో ప్రాణాలొడ్డి పోరాడి కేసుల భారం మోస్తున్న కార్యకర్తలు కోకొల్లలు.



తమకు జగనే నజరానా..జెండాయే నరనరాన అంటున్న కార్యకర్తలు



పార్టీ గెలుపే తమ గెలుపుగా భావించి కష్టించిన కార్యకర్తలు

**ఃఃఎన్నేళ్లు ఇలా..!** 2011 నుంచి పార్టీ కోసం ప్రత్యర్థి పార్టీ నాయకులు, కార్యకర్తలతో 8 ఏళ్ల పాటు పోరాడి 2019లో అధికారంలోకి రాగానే ఆనందపరవశులయ్యారు. వాలంటరీ వ్యవస్థను తెచ్చి గ్రామస్థాయి నాయకులు, కార్యకర్తలకు ప్రజలతో ప్రత్యక్ష సంబంధం లేకుండా చేసి, ఏ మాత్రం ఆదాయ వనరులు చూపకపోవడంతో వారి ఆశలు నిరాశలయ్యాయి. తమకు ఆర్థిక అండదండలు లేకపోవడం, ప్రత్యర్థి పార్టీ నాయకులు, కార్యకర్తలకు పార్టీలకతీతంగా అన్ని పథకాలు అందడం, చట్టపరమైన భరోసా కల్పించడంలో ప్రత్యర్థులదే పైచేయి అయ్యింది. తాము ఆర్థికంగా, రాజకీయంగా బలవంతులు కాలేకపోవడంతో వైకాపా కార్యకర్తలు తీవ్రంగా నలిగిపోయారు. 2011లో పార్టీ ఆవిర్భావం నుంచి 2024 వరకు 13 ఏళ్ల పాటు పార్టీ జెండాను భుజం అరిగిపోయేలా మోసి..నాయకుల అజెండాను నాలుకపై ఉంచుకొని ప్రచారం చేసిన వైకాపా కార్యకర్త నేడు కుదేలైపోతున్నాడు. పార్టీలో కొందరు నాయకులకు మాత్రమే ప్రాధాన్యతనిస్తూ కార్యకర్తలను పట్టించుకోని ఆ పార్టీకి అధికారం కోల్పోగానే ఆ కార్యకర్తలే పెద్దదిక్కుగా మారారు. గతంలో ఈ కార్యకర్తలే తమను నమ్ముకున్న పార్టీని అధికార పీఠంపై కూర్చోబెట్టేంత వరకు అష్టకష్టాలు పడ్డారు. అధికారం దక్కగానే ఆ పార్టీ వాలకంతో కీలకమైన కార్యకర్తలకు కష్టాలు తప్పలేదు. ప్రస్తుతం అధికారం కోల్పోయిన వైకాపా కార్యకర్తల పరిస్థితి దయనీయంగా మారింది. గతం నుంచి నేటి వరకు 13 ఏళ్లు ఎలాంటి ప్రయోజనం లేకుండా, ఇప్పటి నుంచి మరో 5 ఏళ్లు ఏమీ ఆశించకుండా పార్టీని నమ్ముకొని ముందుకు సాగాలనే ఆలోచన కలగగానే వారి గుండె జారుతోంది.

**ఃగ్రామస్థాయిలో నడిపించేది వారే..!** తటస్థ ఓటర్లను, ఇతర ప్రాంతాల్లో నివశిస్తున్న ఆయా పార్టీల అభిమాన ఓటర్లను, ఓటేయడం పట్ల ఆసక్తిలేని ఓటర్లను పోలింగ్ కేంద్రం వద్దకు తీసుకొనివచ్చి ఓటు సద్వినియోగం చేయించడంలో కార్యకర్తలే కీలకం. గ్రామస్థాయిలో పోల్ మేనేజ్‌మెంట్‌ను నడిపించేది వారేనని, ఆ పార్టీకి వారే ప్రాణవాయువని, ప్రత్యర్థి పార్టీలకు వారే మింగుడుపడని వారని అందరికీ తెలిసిందే. కనుక వారంతా మనవారే..మంచిగా చూసుకోవాలనే భావన అటు రాష్ట్ర నాయకత్వంలో, స్థానిక నాయకత్వంలో కనిపించకపోవడంతో కేడర్ నిస్తేజంగా మారుతోంది. అయిదేళ్లకోసారి వచ్చే ఎన్నికలప్పుడు తప్ప తమను పట్టించుకునే వారే లేరని కార్యకర్తలు తరచూ బాధపడటం, ఎన్నికలప్పుడు నాయకులు చూపించే ఆప్యాయతకు కార్యకర్తలు అన్నీ మరచిపోయి పార్టీ జెండాను భుజానికెత్తుకోవడం పరిపాటిగా మారుతోంది. జెండాను మోసే కార్యకర్తలను భుజానికెత్తుకోకపోయినా ఫరవాలేదు గాని.. కింద పడేయకపోతే చాలని మరికొందరు కార్యకర్తలు అభిప్రాయ పడుతుంటారు. తమ గెలుపులో క్రియాశీలకంగా పనిచేసి పార్టీ కోసం స్నేహితులను, బంధువులను కూడా దూరం చేసుకుంటున్న కార్యకర్తల త్యాగాలను గుర్తించే నాయకులు కావాలని కార్యకర్తలు కోరుతున్నారు.

**ఃపంచుడేనా..పెంచుడేది..!** సంక్షేమ పథకాల పేరుతో ప్రజలకు పంచుడేనా..తమకు పార్టీ అండగా నిలబడి ఆత్మవిశ్వాసం పెంచుడేది అంటూ కార్యకర్తలు నిరాశకు గురవుతున్నారు. పార్టీ కోసం పనిచేసిన తమకు, తమవెంట తిరిగిన పార్టీ సానుభూతి పరులకు ప్రస్తుత పరిస్థితుల్లో ప్రత్యర్థుల నుంచి తీవ్రమైన సమస్యలు, దాడులు ఎదురవుతుండటంతో ఈ పరిస్థితికి తమ పార్టీ తీరే కారణమని వైకాపా కార్యకర్తలు ఆరోపిస్తున్నారు. తమ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ప్రస్తుతం వారిలా చట్టాన్ని చుట్టంలా భావించే పరిస్థితి అప్పుడు తమకు లేకపోవడంతోనే ప్రత్యర్థులు అన్ని విధాలా బలవంతులయ్యారని వైకాపా కార్యకర్తలు భావిస్తున్నారు. ఆర్థికపరమైన, చట్టపరమైన అండ దండలు లేకుండా మరో ఐదేళ్లు వారితో ఎలా పోరాడాలని వైకాపా కార్యకర్తలు వాపోతున్నారు.

## చంద్రబాబు మంత్రి వర్గంలో

# చోటు దక్కేదెవరికో..?

## - ఆ ఇద్దరు ఎవరన్నది కొనసాగుతున్న సస్పెన్స్

## - చిన్నబాబు.. పెదబాసు మదిలో ఎవరున్నారో..

## - ఆశల పల్లకిలో పలువురు ఎమ్మెల్యేలు

## - రేపే ప్రమాణ స్వీకారాలు



పయ్యావుల కేశవ్



కాలవ శ్రీనివాసులు



పరిటాల సునీత



కందికుంట వెంకట ప్రసాద్,



సవిత,



ఎంఎస్.రాజు

అనంతపురం, జూన్ 10 ప్రభాతవార్త బ్యూరో

రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునాయుడు ఈ నెల 12న ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఈ ప్రమాణ స్వీకారాన్ని టీవీ ఛానెళ్ల ద్వారా, స్వయంగా చూసి ఆనందించాలని తెలుగు తమ్ముళ్లు ఆతృతతో ఎదురు చూస్తున్నారు. ఈ ఎన్నికల్లో రాష్ట్రంలో అఖండ మెజార్టీతో టిడిపి, జనసేన, బిజెపి కూటమి అత్యధిక స్థానాలు చేజిక్కించుకున్న నేపథ్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రిగా అధికారికంగా చంద్రబాబునాయుడు టిడిపి, కార్యకర్తలు నాయకుల మధ్య జరిగే ప్రమాణ స్వీకారోత్సవం కోసం ఎదురు చూస్తున్నారు. ఈ నేపథ్యంలో చంద్రబాబు క్యాబినెట్‌లో ఉమ్మడి అనంతపురం జిల్లా నుంచి మంత్రి వర్గంలోకి ఎవరిని తీసుకుంటారన్నది ఉత్కంఠ భరితంగా ఉంది. టిడిపి నాయకులు, కార్యకర్తలు ఎవరికివారు ఊహించుకు ంటున్నారు. పక్కాగా పలానా వారికే అవకాశం వస్తుందని చెప్పలేని పరిస్థితుల్లో ముఖ్యమైన టిడిపి నేతలు కూడా ఉన్నారు. మంత్రి వర్గంలో చోటు ఎవరికి దక్కుతుందోనని చెప్పలేమని, చిన్నబాసు, పెద్దబాబు మదిలో ఎవరున్నారో తెలియడం లేదని అభిప్రాయం వ్యక్తం అవుతున్నారు. టిడిపి అధినేత చంద్రబాబునాయుడు, యువనేత నారాలోకేష్‌బాబు కనుసన్నల్లోనే మంత్రి వర్గం పోరుకు అత్యంత గోప్యంగా జరుగుతున్నట్లు తెలుస్తోంది. సామాజిక వర్గాలను పరిగణలోకి తీసుకుని పార్టీకి వారు చేసిన కృషిని పరిగణలోకి తీసుకుని జిల్లాలు, ప్రాంతాలను దృష్టిలో పెట్టుకుని మంత్రివర్గం కూరు ్పకు సన్నాహాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. ఉమ్మడి అనంతపురం జిల్లాలో మంత్రి వర్గంలో చోటు కోసం ఎమ్మెల్యేలు పయ్యావుల కేశవ్, కాలవ శ్రీ నివాసులు, పరిటాల సునీత, సవిత, ఎంఎస్.రాజు, కందికుంట వెంకట ప్రసాద్ పేర్లు బలంగా వినిపిస్తున్నాయి. బిజెపి తరుపున సత్యకుమార్ పేరు కూడా వినిపిస్తోంది. ముఖ్యంగా ఉరవకొండ ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ పేరు బలంగా వినిపిస్తోంది. గతంలో టిడిపి అధికారంలోకి వచ్చిన సమయంలో ఉరవకొండ స్థానంలో పయ్యావుల కేశవ్ ఓడిపోతూ వచ్చారు. ఈ పరిస్థితుల్లో టిడిపి అధికారంలో ఉన్నప్పుడు మంత్రి వర్గంలో చోటు దక్కక నిరాశకు గురైన సందర్భాలు ఉన్నాయి.

ఈ ఎన్నికల్లో రాష్ట్రంలో టిడిపి ఎక్కువ స్థానాలు చేజిక్కించుకోవడమే కాకుండా ఉరవకొండలో కూడా పయ్యావుల కేశవ్ గెలుపొందడంతో ప్రస్తుతం మంత్రి వర్గంలో చోటు కోసం కేశవ్ పేరు బలంగా వినిపిస్తోంది. అదే విధంగా మాజీ మంత్రి రాయదుర్గం శాసనసభ్యులు కాలవ శ్రీనివాసులు పేరుకూడా వినిపిస్తోంది. టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులుగా కాలవ శ్రీనివాసులు పని చేస్తూ టిడిపి అధినేత చంద్రబాబునాయుడుతో మంచి సంబందాలు కొనసాగిస్తూ వస్తున్నారు. వాల్మీకి సామాజిక వర్గానికి చెందిన కాలవ శ్రీనివాసులు కూడా మంత్రి వర్గం రేసులో ఉన్నారు. అదే విధంగా రాప్తాడు శాసనసభ స్థానం నుంచి గెలుపొందిన మాజీ మంత్రి పరిటాల సునీత కూడా మంత్రి వర్గం రేసులో ఉన్నారు. రాష్ట్రంలో రాప్తాడు స్థానానికి మంచి గుర్తింపు ఉంది. పరిటాల కుటుంబానికి కోస్తా జిల్లాలో కూడా అభిమానులు ఉన్నారు. ఈ నేపథ్యంలో మాజీ మంత్రి పరిటాల సునీత ప్రయత్నాలు ఏ మేరకు సఫలీకృతం అవు తాయన్నది వేచి చూడాలి. గతంలో కాలవ శ్రీనివాసులు, పరిటాల సునీత మంత్రి వర్గంలో చోటు కల్పించినందున ఈ విడతలో ఇతరులకు అవకాశం కల్పిస్తారన్న వాదన కూడా ఉంది. ఆ వాదనలో భాగంగా అనంతపురం జిల్లా నుంచి టిడిపి సీనియర్ నాయకులు ఉరవకొండ ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ పేరు ప్రముఖంగా వినిపిస్తోంది.

### శ్రీ సత్యసాయి జిల్లాలో ఎవరికి దక్కేను..?

శ్రీ సత్యసాయి జిల్లాలో మంత్రి వర్గం చోటు కోసం పెనుకొండ ఎమ్మెల్యే సవిత, కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్, మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్.రాజు పేర్లు వినిపిస్తున్నాయి. పెనుకొండ ఎమ్మెల్యే సవిత, మాజీ మంత్రి రామచంద్రారెడ్డి కుమార్తె, కరుబ సామాజిక వర్గానికి చెందిన నాయకురాలు కావడం గమనార్హం. కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ సీనియర్ టిడిపి నాయకులు రెండు దశాబ్దాలుగా కదిరిలో తెలుగుదేశం పార్టీకి అండగా ఉంటూ ఆ పార్టీ బలోపేతానికి చర్యలు కూడా తీసుకున్నారు. ప్రస్తుతం ఆయనపై కేసులు కూడా లేనందున మంత్రి వర్గంలో చోటు కోసం కందికుంట కూడా గట్టి ప్రయత్నం చేస్తున్నట్లు తెలుస్తోంది. శ్రీ సత్యసాయిజిల్లాలో బిసిలకు అవకాశం ఇవ్వాలనుకుంటే సవిత లేదా కందికుంట వెంకట ప్రసాద్‌కు చంద్రబాబు మంత్రి వర్గంలో చోటు దక్కే అవకాశం ఉంది. ఇదే విధంగా రాష్ట్ర టిడిపి ఎస్సీ సెల్ అధ్యక్షునిగా ఎంఎస్.రాజు వైసీపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. రాష్ట్రంలో తిరిగి మాజీ సీఎం వైఎస్.జగన్ అవినీతి అక్రమాలను ఒకవైపు ప్రశ్నిస్తూ మరోవైపు దళితులను టిడిపి వైపు మళ్లించేందుకు గట్టి ప్రయత్నం చేశారు. ఈ ఎన్నికల్లో ఎంఎస్.రాజు మడకశిర నుంచి గెలుపొందినందున మంత్రి వర్గంలో ఎస్సీలకు చోటు కల్పించాలనుకున్నప్పుడు ఎంఎస్.రాజు పేరునుకూడా పరిగణలోకి తీసుకునే అవకాశం ఉంది. ఇదే సమయంలో ధర్మవరం నుంచి బిజెపి తరుపున గెలుపొందిన బిసి సామాజిక వర్గానికి చెందిన సత్యకుమార్ పేరు కూడా వినిపిస్తోంది. బిజెపి కోటాలో సత్యకుమార్‌కు కూడా మంత్రి వర్గంలో చోటు దక్కే అవకాశాలు లేకపోలేదు. అయితే బిజెపి తరుపున సృజనా చౌదరి, కామినేని లాంటి ముఖ్యులు కూడా గెలిచి మంత్రి వర్గంలో చోటు కోసం ప్రయత్నిస్తున్నందున సత్యకుమార్‌కు ఏ మేరకు అవకాశాలు ఉంటాయన్నది చెప్పలేని పరిస్థితి నెలకొంది. ఈ నెల 12వ తేదిన మంత్రి వర్గ విస్తరణ కూడా జరుగుతున్నందున ఉమ్మడి అనంతపురం జిల్లా నుంచి ఎవరికి దక్కుతుందన్నది స్పష్టంగా చెప్పలేని పరిస్థితి నెలకొంది. ఒక సునామిలా టిడిపి, జనసేన, బిజెపి అభ్యర్థులు గెలవడంతో రాష్ట్రంలో మంత్రి వర్గంలో చోటు కోసం ఆశావహులు కూడా ఎక్కువయ్యారు. ఈ నేపథ్యంలో మంత్రి వర్గం కూర్పు టిడిపి అధినేత చంద్రబాబునాయుడుకు కత్తిమీద సాములాంటిదే అని పరిశీలకులు భావిస్తున్నారు.

# ఫైల్స్‌ను ఎప్పటికప్పుడు పరిశీలన చేసి పరిష్కరించాలి

## - జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

అనంతపురం కలెక్టరేట్, జూన్ 10 ప్రభాతవార్త

కలెక్టరేట్‌లోని వివిధ విభాగాల్లో ఫైల్స్ను ఎప్పటికప్పుడు పరిశీలన చేసి పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ ఆదేశించారు. సోమవారం అనంతపురం కలెక్టరేట్‌లోని వివిధ విభాగాలను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. కలెక్టరేట్‌లోని ఏ.బి సెక్షన్, సి.డి.ఈ సెక్షన్‌లు, ఎన్నికల సెల్, రికార్డు రూమ్, కెఆర్‌సి రూమ్, భూ సంస్కరణల కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కలెక్టరేట్‌లోని వివిధ విభాగాల ఉద్యోగులందరూ ఐడి కార్డులను తప్పనిసరిగా ధరించాలన్నారు. ఉద్యోగుల సీట్ల వద్ద నేమ్ ప్లేట్లు వుండాలన్నారు. ఉద్యోగులందరూ కలెక్టరేట్ వాట్సప్ గ్రూప్‌లో వుండేలా చూసుకోవాలన్నారు. ఆర్టిఐ యాక్ట్, ఎస్‌సి, ఎస్‌టి కమీషన్ నుండి వచ్చిన ఫైల్స్, కారుణ్య నియామకాలకు సంబంధించిన ఫైల్స్ ఇతర ఫైల్స్ వెంట వెంటనే పరిష్కరించేలా చర్యలు చేపట్టాలన్నారు. అన్ని రకాల ఫైల్స్‌లను త్వరితరగతిన పరిశీలనచేసి పరిష్కరించేలా దృష్టి పెట్టాలన్నారు. ఎన్‌హెచ్ 544కు సంబంధించి చాలా సమస్యలు వస్తున్నాయని, వాటిని కరెక్ట్‌గా కరెక్షన్ చేయాలన్నారు. మాజీ ఆర్మీ అధికారుల సమస్యలను పరిష్కరించాలన్నారు. భూ సంస్కరణల కార్యాలయాన్ని కలెక్టరేట్ సెక్షన్‌లోకి మార్పు చేయాలన్నారు. ఉద్యోగులంతా వారికి కేటాయించిన బాధ్యతలను చక్కగా నిర్వర్తించాలన్నారు. కలెక్టరేట్‌కు ఐఎస్‌ఒ సర్టిఫికెట్ కోసం దరఖాస్తు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ బొల్లిపల్లి వినూత్న, ఇన్‌చార్జ్ డిఆర్‌ఒ ఆనంద్, కలెక్టరేట్ ఏఒ అంజన్‌బాబు, కలెక్టరేట్ ఎలక్షన్ సెల్ సూపరింటెండెంట్ రవికుమార్, ఆయా సెక్షన్ల డిప్యూటి తహశీల్దార్లు, సిబ్బంది పాల్గొన్నారు.





కల్టెరేట్‌లోని వివిధ విభాగాలను తనిఖీ చేస్తున్న జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

## నరేంద్రమోడీ ప్రధానిగా ప్రమాణస్వీకారం సందర్భంగా సంబరాలు

మడకశిర జూన్ 10 ప్రభాతవార్త;



కేక్ కట్ చేస్తున్న కూటమి నాయకులు

నరేంద్ర దామోదర్ దాస్ మోడీ ముచ్చటగా మూడవసారీ ప్రధానమంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన సందర్భంగా సోమవారం పట్టణంలోని అంబేద్కర్ సర్కిల్‌లో బిజెపి తేదేపా జనసేన నాయకులతో కలసి కిసాన్ మోర్చా రాయ లసీమ జోనల్ ఇంఛార్జ్ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్‌లను పంచిపెట్టి టపాసులు కాల్చి విజయోత్సవ సంబరాలు జరుపుకొన్నారు. చంద్రశేఖర్ మాట్లాడుతూ నరేంద్రమోడీ ఆధ్వర్యంలో భారతదేశం సర్వతో ముఖాభివృద్ధి చెందుతుందని అలాగే రాష్ట్రంలో చంద్రబాబునాయుడు పవన్‌కళ్యాణ్‌ల నాయకత్వంలో ఆర్థికసంక్షోభంలో ఉన్నటువంటి రాష్ట్రం ముందుకు దూసుకుపోతుందని వారు అన్నారు. ఈకార్యక్రమంలో మడకశిర అసెంబ్లీ కన్వీనర్ హనుమంతరాయప్ప, కిసాన్ మోర్చా మడకశిర అసెంబ్లీ ఇంఛార్జ్ డాక్టర్ కెఆర్‌వి.గుప్తా, తేదేపా మండల కన్వీనర్ లక్ష్మీనారాయణ, నారాయణగౌడ్, యశ వ్వంత్, ఎన్.ఆర్.హను మంతరా యప్ప, వీరప్ప, విక్టోరియారాణి, లక్ష్మీనారాయణ, దొడ్డరంగేగౌడ్, సుబ్బరాయుడు, హేమావతిరాజు, భానుదాస్, శివకుమార్, రాధాకృష్ణ, శ్రీనివాస్, సుధాకర్, దొడ్డయ్య, శివరామిరెడ్డి, తిప్పన్న, హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ప్రారంభించిన వైస్ వుడ్ స్కూల్ పర్మిషన్‌ను వెంటనే రద్దు చేయాలి

మడకశిర టౌన్, జూన్ 10 ప్రభాతవార్త:



జిల్లా విద్యాశాఖ అధికారి మీనాక్షికి వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

.ప్రభుత్వ కళాశాలల మనుగడకు గండి కొడుతున్న ప్రైవేట్ క ళాశాల అయ్యవారిపల్లి సమీపంలో ఏర్పాటు చేసిన వెంకటేశ్వర క ళాశాలను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. నిన్నటిరోజు వార్త పత్రికలో ప్రచురితమైన గంజాయి మత్తులో యువత అనే శీర్షికపై స్పందించిన మడకశిర టిఎన్ఎస్ఎఫ్ నాయకులు సత్యసాయి జిల్లా విద్యాశాఖ అధికారి మీనాక్షిను కలిసి వెంకటేశ్వర కళాశాలలో విద్యార్థులకు కొన్ని అసాంఘీక శక్తులు గంజాయి సరఫరాచేస్తూ విద్యార్థులను బానిసలుగా తయారు చేస్తున్నారని ఆరోపిస్తూ అదే కళాశాలలో పాఠశాలను నిర్వహించడానికి ప్రయత్నిస్తున్న యాజమాన్య నిర్ణయాలపై తీవ్రంగా నిరసిస్తూ పాఠశాల నిర్వహించడానికి ఇచ్చినటువంటి పర్మిషన్లు వెంటనే రద్దు చేయాలని లేని పక్షంలో మడకశిరలోని అన్ని విద్యార్థి సంఘాలతో కలిసి పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపట్టామని డిఈఓ దృష్టికి తీసుకు వెళ్లడం జరిగింది. డిఈఓ స్పందిస్తూ తగిన విచారణ జరిపించి దీనికి కారణమైన స్కూల్, కళాశాల యాజమాన్యాలపై త్వరలోనే చర్యలు తీసుకుంటామని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు జవనడుకు రంగస్వామి, పెనుకొండ టిఎన్ఎష్ఎఫ్ అధ్యక్షులు పార్థుయాదవ్, పుట్టపర్తి టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు శ్రీనివాసులు, టిఎన్ఎస్ఎఫ్ మడకశిర కమిటీ సభ్యులు వరప్రసాద్, గోపాల్, మురళీ, రమణ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు క్రమశిక్షణతో మెలగాలి

- శాంతి మెడికల్ దేవరాజ్

పావగడ, జూన్ 10 ప్రభాతవార్త:



విద్యార్థులకు ఉచితంగా బ్యాగులు, నోట్ పుస్తకాలు వితరణ చేస్తున్న దృశ్యం

విద్యార్థులు క్రమశిక్షణతో మెలిగి కృషి, పట్టుదలను పెంపొందించుకుని ఉన్నత విద్యను అభ్యసించాలని శాంతి మెడికల్ దేవరాజ్ పేర్కొన్నారు. సోమవారం తెలుగు చలనచిత్రం నటుడు, హిందూపురం నియోజకవర్గం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ 64వ పుట్టిన రోజు సందర్భంగా బాలకృష్ణ అభిమానుల సంఘం ఆధ్వర్యంలో పావగడ పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు ఉచితంగా బ్యాగులు, నోట్ పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో దేవరాజ్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రభుత్వ పాఠశాలలో చేరిన విద్యార్థులు కూడా అత్యంత ప్రతిభ గల వారిని ఆదర్శంగా తీసుకొని విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించి ఉన్నత పదవులను పొందాలని సూచించారు. రిటైర్డ్ సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ వైఆర్.చౌదరి మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు మూల భూత సౌకర్యాలు తక్కువగా ఉన్నాయని అయినా విద్యార్థులు తమ ప్రతిభను చాటుకుంటున్నారని తెలిపారు. విద్యార్థులు కృషి పట్టుదలతో చదివి సమాజంలో ఉన్నత స్థానాన్ని చేరుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్య క్రమంలో బిఆర్‌సి వెంకటేష్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఆనంద్, సిబ్బంది, ఎస్‌డిఎంసి అధ్యక్షులు మల్లికార్జున, కాంత, తరకారి కిట్టు, వల్లూరు గోవింద్, జెడిఎస్ నాయుడు గంగాధర్‌నాయుడు, కోట్ల సుబ్ర హ్మణ్యం, పళవల్లి సుమన్, వీరమ్మనహళ్లి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో మహిళకు తీవ్ర గాయాలు

- హుటాహుటిన బెంగుళూరు ఆసుపత్రికి తరలింపు

అగళి, జూన్ 10 ప్రభాతవార్త:

మండల పరిధిలోని గ్యారగొండనపల్లి గ్రామానికి చెందిన ప్రభా అనే మహిళకు సోమవారం రోడ్డు ప్రమాదంలో తీవ్ర రక్తగాయాలు అయ్యాయి. ముఖానికి తలకు బలమైన గాయాలు కావడంతో హుటాహుటిన మెరుగైన చికిత్స కోసం బెంగుళూరుకు తరలించారు. సంఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. ప్రమాదంలో గాయపడిన ప్రభ తన కూతురుని ఆదర్శ పాఠశాలలో అడ్మిషన్ చేయడానికి ద్విచక్ర వాహనంలో వెల్తుండగా అటుపక్క నుంచి వచ్చిన కర్ణాటక రాష్ట్రం శిరకు చెందిన బీడీలు తీసుకొస ్తున్న సుమో ఢీ కొనడంతో ఆమెకు తీవ్ర గాయాలు అయ్యాయి. ప్రథమ చికిత్సను డా.శివానంద అందించారు. మెరుగైన చికిత్స కోసం బెంగుళూరు ఆసుపత్రికి తరలించారు.

## పుస్తకాలను చూపుతున్న ఎంఈఓ

అగళి, జూన్ 10 ప్రభాతవార్త :

2024-25కుగాను విద్యార్థులకు అటు పాఠ్యపుస్తకాలతోపాటు ఇటు నోట్ పుస్తకాలు సిద్ధంగా ఉన్నట్లు ఎంఈఓ చంద్రశేఖర్‌నాయుడు తెలిపారు. మొత్తం 22,267 పుస్తకాలు 1 నుంచి 10వ తరగతికి సిద్ధంగా ఉన్నట్లు ఎంఈఓ తెలిపారు. అదే విధంగా 18,564 నోట్ పుస్తకాలు 6 నుంచి 10వ తరగతి విద్యార్థులకు సిద్ధమైనట్లు తెలిపారు. 2180 మందికి బెల్టులు, 1 నుంచి 5వ తరగతి చదివే బాలబాలికలకు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ఇంకా విద్యార్థులకు బ్యాగులు, యూనిఫారం, షూస్ రావాల్సి ఉంది. సిద్ధమైన పుస్తకాలను త్వరలో పంపిణీ చేస్తామని ఎంఈఓ తెలిపారు.

## ప్రభుత్వ కార్యాలయాకలు నారా చంద్రబాబునాయుడు ఫోటో అందజేత

రొద్దం, జూన్ 10 ప్రభాతవార్త:



చంద్రబాబునాయుడు చిత్రపటాన్ని ఎంపిడిఓకు అందజేస్తున్న సర్పంచు మంజు ఎంపిటిసి రమేష్ యాదవ్

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నూతన ముఖ్యమంత్రిగా ఎన్నికైన నారా చంద్రబాబునాయుడు ఫోటోను రొద్దం మండలం కంబాలపల్లి గ్రామ సర్పంచు కె.రాజు గ్రామ సచివాలయం, కంబాలపల్లి ఆర్‌బికె కేంద్రంలో పంచాయితీ కార్యదర్శికి, ఎంపిఇఓకి అందజేసి తన అభిమానాన్ని చాటుకున్నారు. అదే విధంగా నారా చంద్రబాబునాయుడు ఫోటోను కంబాలపల్లి తహశీల్దారు ఆఫీస్, మండల పరిషత్ కార్యాలయం, వెలుగు కార్యాలయం సంబంధిత అధికారులకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కంబాలపల్లి సర్పంచు వెంకట కంబాలపల్లి ఎంపిటిసి రమేష్, కంబాలప్లి పంచాయితీ నాయకులు పాల్గొన్నారు.

## సినీ హీరో నారా రోహిత్‌కు కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే ఎంఎస్.రాజు

మడకశిర టౌన్, జూన్ 10 ప్రభాతవార్త:



సినీ హీరో నారా రోహిత్ కామెడి యాక్టర్ సప్తగిరిలకు కృతజ్ఞతలు తెలిపిన ఎంఎస్.రాజు

మడకశిర నియోజకవర్గంలో తెలుగు దేశం పార్టీ ఎమ్మెల్యే ఎంఎస్.రాజు ప్రచారంలో నారా రోహిత్ గెలుపుకోసం ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన గెలిచిన అనంతరం సోమవారం ఉదయం హైదరాబాద్‌లో సినీ హీరో నారా రోహిత్, ఎమ్మెల్యే ఎంఎస్.రాజు కలిసి తెలుగుదేశం పార్టీ గెలుపుకోసం కృషి చేసినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం కామెడీ యాక్టర్ సప్తగిరికు కూడా ఎమ్మెల్యే ఎంఎస్.రాజు కృతజ్ఞతలు తెలిపారు. తెలుగుదేశం పార్టీ ఎన్నికల్లో ప్రచారంలో భాగంగా సినినటి హీరో నారా రోహిత్, సినిమా కామెడి యాక్టర్ సప్తగిరి, అమరాపురం, రొళ్లలో ప్రచారంలో పాల్గొన్న ఎంఎస్.రాజును గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన మాట మడకశిర ప్రజలు ఆకర్షితులై ఎంఎస్.రాజును ఎమ్మెల్యేగా గెలిపించి అసెంబ్లీకు పంపించారు.

## ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారం క్రీడా మైదానంలో ఎల్ఈడి స్క్రీన్ ఏర్పాట్లు పరిశీలన

ధర్మవరం రూరల్, జూన్ 10 ప్రభాతవార్త :



క్రీడా మైదానాన్ని పరిశీలిస్తునన టిడిపి నేతలు

ఈ నెల 12వ తేదిన చంద్రబాబునాయుడు ప్రమాణ స్వీకారం సందర్భంగా పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల క్రీడా మైదనాంలో నియోజకవర్గ ప్రజలు వీక్షించేందుకై ఎల్ఈడి స్క్రీన్ ఏర్పాట్లను రాష్ట్ర కార్యదర్శి గోనుగుంట్ల విజయ్‌కుమార్, మహేష్ చౌదరి, ఎల్.నరేంద్ర చౌదరి, పరిసే సుధాకర్, కొత్తపేట ఆది, సంధరాఘవ, పురుషోత్తం గౌడ్, గుడిపాటి చంద్ర, మాధవరెడ్డి, విజయ్‌చౌదరి, అమర, సుధాకర్లు గ్రౌండ్‌కి వెళ్లి పరిశీలన చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రమాణ స్వీకార ఏర్పాట్లను త్వరితగతంగా నిర్వహించి ప్రజలకు వీక్షించేలా చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. గత ప్రభుత్వ హయాంలో రాష్ట్ర అభివృద్ధి జరగకపోవడం, అప్పుల పాలు కావడం వలన, ఎంతో మంది ప్రజలు అనేక ఇబ్బందులను ఎదుర్కొన్నారు. నేడు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో తప్పక నడిపిస్తాడని, ఆయనకున్న అనుభవం ఎనలేనిదని, తప్పక అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం జరిగి తీరుతుందని వారు స్పష్టం చేశారు. గ్రౌండ్‌లో ఎల్ఈడి స్క్రీన్ ఏర్పాట్ల పట్ల ప్రజలు కూడా హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బిసిలకు మంత్రి పదవిలో అవకాశం ఇవ్వండి

- పట్టు చీరల వ్యాపారస్తుల వినతి

ధర్మవరం రూరల్, జూన్ 10 ప్రభాతవార్త :



మాట్లాడుతున్న పట్టు చీరల వ్యాపారస్తులు

సార్వత్రిక ఎన్నికల్లో ధర్మవరం బిజెపి అభ్యర్థి సత్యకుమార్ యాదవ్, కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్‌లు అత్యధిక మెజార్టీతో గెలుపొంది గొప్ప విజయాన్ని సాధించడం ఎంతో సంతోషించదగ్గ విషయమని ధర్మవరం పట్టు చీరల తయారీ వ్యాపారస్తుల సంఘం అధ్యక్షులు గిర్రాజు రవి, కార్యదర్శి హేమంత్‌కుమార్, ఉపాధ్యక్షులు పోలా ప్రభాకర్, రంగ మాదినారాయణ, గౌరవ అధ్యక్షులు పోలా వెంకటరమణ, కలవల రాంకుమార్‌లు తెలిపారు. ఈ సందర్భంగాపట్టణంలోని సెమినారాయణ స్వామి దేవాలయంలో చేనేత వ్యాపారస్తుల అత్యవసర సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ.. గత కొన్ని సంవత్సరాలుగా ధర్మవరం ఎటువంటి అభివృద్ధికి నోచుకోలేక పోయిందని వ్యాపారస్తులు చేనేత కారిర్మకులు ఎన్నో ఇబ్బందులను ఎదుర్కోవడం జరిగిందని వారు తెలిపారు. 56 సంవత్సరాలు తర్వాత బిసి అభ్యర్థి సత్యకుమార్ యాదవ్‌కు ఎమ్మెల్యేగా అవకాశం బిజెపి పార్టీ ఇవ్వడం, నియోజకవర్గ ప్రజలు, వ్యాపారస్తులు, చేనేతలు కూడా అధిక మెజార్టీతో గెలిపించడం చరిత్రలో చారిత్రాత్మక సంఘటన అని తెలిపారు. సత్యకుమార్ యాదవ్‌కు కేంద్రంలో ఉన్నటువంటి ప్రధానమంత్రి మోదీ, అమిత్‌షా, వివిధ కేంద్రంలో గల మంత్రులతో ఎ ంతో సన్నిహిత సంబంధం ఉందని, ఈ సన్నిహిత సంబంధం తోనే తప్పకుండా ధర్మవరం అభివృద్ధికి నోచుకుంటుందని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వీరి ఇ రువురికి మంత్రి పదవులు ఇవ్వటంలో ఒక ప్రత్యేక శ్రద్ధను కనబరచాలని వారు విన్నవించుకున్నారు. ఈ కార్యక్రమంలో సభ్యులు జయశ్రీ, నీలూరి శ్రీనివాసులు, నామాల శంకర్, కలవల మురళీధర్, పామిశెట్టి శివశంకర్, గిర్రాజు శశిధర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బాలయ్య పుట్టినరోజు వేడుకలు.

కొత్తచెరువు జూన్ 10 ప్రభాతవార్త:



కేక్ కు కట్ చేసున్న అభిమానులు.

కొత్తచెరువు మండల కేంద్రంలోని ఎన్టీఆర్ సర్కిల్ నందు సనీ నటుడు హిందుపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ పుట్టినరోజు వేడుకలను నందమూరి అభిమానులు తెదేపా నాయకులు కలిసి సోమవారం పుట్టినరోజు వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.ముందుగా నందమూరి బాలకృష్ణ చిత్రపటాన్ని ఉంచి పూలమాల వేశారు.భారీ కేక్ కట్ చేసి ఒకరికొకరు తినిపించుకున్నారు.అనంతరం భోజనాలు ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అటుసినీ రంగంలోనూ ఇటు రాజకీయరంగంలోనూ బాలకృష్ణకు తిరుగే లేదన్నారు.అయన ముచ్చటగా మూడోసారి ఎమ్మెల్యేగా భారీ చెజారిటీతో గెలుపొందారు.హైదరాబాద్‌లోని బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రి నీ స్థాపించి ఉచిత వైద్యం అందిస్తున్నారు.జైబాలయ్య జైజై బాలయ్య అంటూ నినాదాలు చేస్తూ బాలయ్యకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ మరింత ఉన్నత శిఖరాలకు చేరాలని అభిమానులు కోరారు.ఈ కార్యక్రమంలో హిందుపురం పార్లమెంట్ అధికార ప్రతినిధి సల్లక్కగారి శ్రీనివాసులు వలిబి శ్రీనివాసులు,డ్రైవర్ కేశప్ప,హరి,మహిళాలు టిడిపి అభిమానులు పాల్గొన్నారు.

## రైతులకు నాణ్యమైన విత్తనాలు పంపిణీ చేయాలి

పుట్టపర్తి రూరల్ జూన్ 10 ప్రబాతవార్త :

రైతులకు నాణ్యమైన వేరుశనగ,కంది విత్తనాలను అందించాలని ఏపి రైతు సంఘం నాయకులు పుట్టపర్తిలోని అగ్రికల్చర్ కార్యలయంలో ఏఓ కు వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి జెవి రమణ మాట్లాడుతూ జిల్లాలోని 32 మండలలో రైతులకు అవసరమైన వర్షాలు రావడం జరుగుతున్నది కావున రైతులకు అవసరమైన విత్తనాలను,ఎరువులను అందించాలని కోరారు.అనేక ప్రాంతాలలో విత్తనాల కొరత ఉన్నదని మరికొన్న ప్రాంతాలలో నాణ్యమైన విత్తనాలు అందించతడం లేదని రైతులు ఇప్పటికే అనేక రకాల ఇబ్బందులు పడుతున్నరని,కావున రైతులకు అవసరమైన వేరుశనగ విత్తనాలను కందులను అందించి రైతులను ఆదుకోవాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ బ్యాంకులలో జమ కాలేదని కరువు సహాయక చర్యలు చేపట్టాలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికైనా ప్రభుత్వాలు స్పందించి రైతు సమస్యలను పరిష్కరం చేయాలని ముఖ్యంగా బ్యాంకులలో స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ పెంచి రైతులకు కొత్త రుణాలను మంజూరు చేయాలని పాత రుణాలు వడ్డీ మాత్రం జమ చేయించుకుని రుణాలను రీ షెడ్యూల్ చేయాలని ఆయన ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో అడపాల వేమనారాయన,ఏపి రైతు సంఘం జిల్లా నాయకులు పోలెపల్లి ముత్యాలప్ప ఏపి రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పాల్గొన్నారు.

## ఘనంగా సినీ నటుడు బాలకృష్ణ జన్మదిన వేడుకలు

గోరంట్ల జూన్ 10 ప్రభాతవార్త:



కేక్ కట్ చేస్తున్న బాలకృష్ణ అభిమానులు.

సనీనటుడు,హిందుపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ జన్మదిన వేడుకలు సోమవారం గోరంట్ల పట్టణంలోని బాలకృష్ణ వీరాభిమానుల నడుమ ఘనంగా నర్వహించారు.ముఖ్యఅతిధిగా మాజి ఎంపిటీసి టిడిపి నాయకులు నిమ్మల యువశేఖర్ విచ్చేసి చిన్నారుల చేత కేక్‌కట్ చేసి బాలయ్య బాబుకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నందమూరి బాలకృష్ణ తండ్రికి తగ్గ తనయుడిలా హిందుపురం నియోజకవర్గంలో తనకు ఎవరూ సాటి లేరని ఎమ్మెల్యేగా అత్యధిక మెజారిటీతో హ్యాట్రిక్ కొట్టారని భవిష్యత్తులో కూడా ఇలాగే భారి మెజారిటీతో గెలుపొంది మరింత ఉన్నత స్థానాలకు చేరాలని ఆకాక్షించారు.అలాగే జైబాలయ్య జైజై బాలయ్య అంటూ నినాదాలు చేశారు.ఈ కార్యక్రమంలో నందమూరి బాలకృష్ణ అభిమానులు శెట్టి కృష్ణమూర్తి,మల్లికార్జున,హరి,ఎన్‌బికే మనిశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో 64వ పుట్టినరోజులు వేడుకలు కేక్ కట్ చేసి అభిమాన నటుడుకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గోరంట్ల మండల నందమూరి అభిమానులు ఎస్వినారాయణ,స్థాల్ రమణ,త్యాగరాజు, సుధాకర్ నాయక్,వృషభ దేవుడు,చందు,కుమ్మర ఈశ్వర్,సురేష్ గౌడ్,మహేంద్ర ,చంద్ర,శివ,టైలర్ కృష్ణ,ల్యాబ్ సుబహన్,శంకర్,పరమేష్,హనుమన్న,శ్రీశైలం శ్రీనివాస్,జయచంద్ర,చంద్ర శేఖర్,సూరి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బాలకృష్ణ జన్మదిన వేడుకలు

పుట్టపర్తి రూరల్ జూన్ 10 ప్రభాతవార్త :



కేక్‌ను కట్ చేస్తున్న అభిమానులు

శ్రీసత్యసాయి జిల్లా కేంద్రమైన పుట్టపర్తి హనుమన్ సర్కిల్ నందు సనీరంగంలో అభిమాన కథానాయకుడిగా,రాజకీయరంగంలో ఆదర్శ ప్రజానాయకుడిగా, వెలుగొందుతూ బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రి చైర్మెన్‌గా, సామాజిక రంగంలో సైతం ప్రజలకు విశేష సేవలందిస్తూ, హిందూపురం ఎమ్మెల్యేగా హ్యాట్రిక్ సాధించిన నందమూరి బాలకృష్ణ గారి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.అలాగే తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యదర్శి సామకోటి ఆదినారాయణ పుట్టినరోజు సందర్భంగా పుట్టపర్తి తెలుగుదేశం పార్టీ ముఖ్యనాయకులు కార్యకర్తల సమక్షంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం వారు మాట్లాడుతూ నందమూరి బాలకృష్ణ తండ్రికి తగ్గ తనయుడిలా హిందుపురం నియోజకవర్గంలో తనకు ఎవరూ సాటి లేరని ఎమ్మెల్యేగా అత్యధిక మెజారిటీతో హ్యాట్రిక్ కొట్టారని భవిష్యత్తులో కూడా ఇలాగే భారి మెజారిటీతో గెలుపొంది మరింత ఉన్నత స్థానాలకు చేరాలని ఆకాక్షించారు.అలాగే జైబాలయ్య జైజై బాలయ్య అంటూ నినాదాలు చేశారు.ఈ కార్యక్రమంలో ఐదవ వార్డు ఇంచార్జ్ బేకరి నాయుడు,చిట్టిబాబు,మోహన్ నాయుడు,బండల సూరి,గూడూరు శంకర్,కేశవ్ప,నారాయణప్ప,రవి,పోతన్న,కొవెలగుట్టపల్లి కేశప్ప,నాయుడు,నాగభూషణ,రామప్ప,చెన్నప్ప,తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా జిల్లాలో ఎన్నికలు జరగడం అభినందనీయం - ప్రభుత్వ ఉద్యోగుల సంఘం

పుట్టపర్తి టౌన్ జూన్ 10 ప్రభాతవార్త



డిఆర్‌ఓ ను సన్మానిస్తున్న ఉద్యోగ సంఘాల నాయకులు.

జిల్లాలో ఎలాంటి సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా ఎన్నికలు నిర్వహించడంలో జిల్లా కలెక్టర్ అరుణ్‌బాబు,ఎస్పీ మాధవరెడ్డిన ఇతర ఉన్నతాధికారుల కృషి అభినందనీయమని రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సంఘం నాయకులు పేర్కొన్నారు.సోమవారం కలెక్టర్ కార్యలయంలో కలెక్టర్ అందుబాటులో లేనందున డిఆర్‌ఓ కొండయ్యను దృశ్శిలవాలతో సన్మానించి,కృతజ్ఞతలు తెలిపారు.ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా యంత్రాంగం కృషి డిఆర్‌ఓ మాట్లాడుతూ జిల్లాలోని అధికారులు,రాజకీయ పార్టీ నాయకులు పాత్రికేయులు అందరూ సమిష్టి కృషితతో ఎన్నికలు సజావుగా జరిగాయన్నారు.అలాగే జిల్లా ఎస్పిని కలిసి దుశ్యాలువాతో సన్మానించారు.పటిష్ట భద్రత ఏర్పాట్లతో ఎన్నికల పోలింగ్ కౌంటింగ్‌కి ఎస్పీ కృషి చేశారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా అధ్యక్షులు బివి భాస్కర్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి రాజశేఖర్,నాయకులు రమేష్‌రెడ్డి,గొవిందప్ప,లక్ష్మినారాయణరెడ్డి,రమణారెడ్డి,బూతే గౌడ్,అబ్దుల్ ఖాదర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సామకోటి ఆదినారాయణ జన్మదిన వేడుకలు

బుక్కపట్నం, జూన్ 10, ప్రభాతవార్త:



సామకోటి ఆదినారాణను సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్న దృశ్యం

మండల పరిధిలోని జానకంపల్లి వద్ద ఉన్న ఎస్ఎంఎస్ ఫంక్షన్ హాలునందు తెదేపా జిల్లా కార్యదర్శి సామకోటి ఆదినారాయణ 44వ జన్మదినవ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. తొలుత ఆయనను దుశ్శలువలతో సత్కరించి ఆయనచే కేక్ చేయించి ఆనందం పంచుకున్నారు. ఆయన మరిన్ని సేవా కార్యక్రమాలతో ప్రజాదరణ పొంది ఉన్నత పదవులు పొందాలని పలువురు ఆకాంక్షించారు. ఈ కార క్రమంలో బుక్కపట్నం టిడిపి, జనసేన యువనాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఫిర్యాదులపై సకాలంలో స్పందించాలి

-ఎస్పి ఎస్.వి.మాధవ రెడ్డి

పుట్టపర్తి,జూన్ 10, ప్రభాతవార్త:

స్పందన ద్వారా వచ్చే ఫిర్యాదులను సకాలంలో పరిష్కరించాలని శ్రీసత్యసాయి జిల్లా ఎస్పి మాధవ రెడ్డి సంబంధిత పోలీసు అధికారులకు సూచించారు. సోమవారం నిర్వహించి స్పందన కార్యక్రమంలో జిల్లాలో వివిధ ప్రాంతాల నుండి విచ్చేసిన ప్రజల నుండి ఎస్పి 6 పిటిషన్లను స్వీకరించారు. స్పందన ద్వారా వచ్చే పిటిషన్లను క్షుణ్ణంగా పరిశీలించి బాధితులకు న్యాయంజరిగేలా చూస్తామని ఎస్పి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్‌బి సిఐ బాలసుబ్రమణ్యం రెడ్డి, డిసిఆర్‌బిసిఐ శ్రీహర్ష, సిబ్బంది పాల్గొన్నారు.

## సమర్థవంతంగా పని చేయాలి

పుట్టపర్తి, జూన్ 10, ప్రభాతవార్త:





ఎస్పికి పుష్పగుచ్ఛం అందిస్తున్న పదోన్నతి పొందిన ఎఎస్ఐలు సూర్యనారాయణ, నజీర్ అహ్మద్

సమర్థవంతంగా పని చేసి ప్రజల్లో పోలీస్ శాఖకు మంచి పేరు తీసుకురావాలని శ్రీసత్యసాయిజిల్లా ఎస్పి ఎస్.వి.మాధవ రెడ్డి నూతనంగా ఎస్ఐలుగా పదోన్నతులు పొందిన పోలీసులకు సూచించారు. సికెపల్లి, కియా పోలీస్ స్టేషన్‌లలో ఎఎస్ఐలుగా పనిచేస్తున్న సూర్యనారాయణ, నజీర్‌అహ మ్మద్‌లకు ఎస్ఐలుగా పదోన్నతి లభించింది. వారు జిల్లాఎస్పిని సోమవారం ఎస్పి ఛాంబర్‌లో మర్యాద పూర్వకంగా కలుసుకొని పుష్పగుచ్ఛం అందించారు. ఈ సందర్భంగా ఎస్పి వారికి పలు సూచనలు, సలహాలు అందించారు.

## ఎస్‌పికి ఉద్యోగుల సంఘం ధన్యవాదాలు

పుట్టపర్తి, జూన్ 10, ప్రభాతవార్త:



ఎస్‌పిని సన్మానిస్తున్న రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సంఘం నాయకులు

2024 సార్వత్రిక ఎన్నికలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎన్నికల ప్రక్రియను సజావుగా జరిపించడం పట్ల ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉద్యోగుల సంఘం ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపింది. సోమవారం ఈ మేరకు పుట్టపర్తి, కదిరి తాలూక కార్యవర్గ సభ్యులు ఎస్‌పిని జిల్లా పోలీస్ కార్యాలయంలోని ఎస్‌పి ఛాంబర్‌లో మర్యాదపూర్వకంగా కలుసుకొని దుశ్శలువ కప్పి పుష్పగుచ్ఛం అందించి హర్షం వ్యక్తం చేశారు. దీనిపై ఎస్‌పి స్పందిస్తూ అందరిసమిష్ట కృషి వల్లే ఇది సాధ్యమైందని, ప్రజలు, ప్రభుత్వ అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది పాత్రికేయులు, అభ్యర్థులు, రాజకీయ ప్రతినిధులు అందరూ సహకరించడం వల్లనే జిల్లాలో ఎన్నికలు సమర్థవంతంగా నడిచాయన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగులు సంఘం నాయకులు జిల్లా అధ్యక్షులు వి.బి.భాస్కర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రాశేఖర్, ఉపాధ్యక్షులు రమేష్ రెడ్డి, గోవిందప్ప, మల్లికార్జున, వెంకటేశులు, సహాధ్యక్షులు నాగేంద్ర, పుట్టపర్తి తాలూక అధ్యక్షులు లక్ష్మినారాయరెడ్డి, ప్రధాన కార్యదర్శి వి.బి.రమణారెడ్డి, సహాధ్యక్షులు ఫక్రొద్దీన్, మడకశిర తాలూ క అధ్యక్షులు భూతే గౌడ్, పెనుకొండ తాలూక అధ్యక్షులు అబ్దుల్ ఖాదర్, జిల్లా కార్యవర్గ సభ్యులు, తాలూక కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## దేవగానపల్లి, నాగోనపల్లిలో వేధిస్తున్న లో ఓల్టేజి సమస్య

అమరాపురం, జూన్ 10 ప్రభాతవార్త:

మండలంలోని తమ్మడేపల్లి విద్యుత్ సబ్‌స్టేషన్ కింద వున్న దేవగానపల్లి, నాగోనపల్లి గ్రామాల్లో లో ఓల్టేజితో ఇబ్బందులు నెలకొన్నట్లు గ్రామ ప్రజలు పేర్కొంటున్నారు. ప్రస్తుతం ఈ సమస్య పరిష్కారానికి విద్యుత్ అధికారులు ప్రత్యేక విద్యుత్ లైన్లను సబ్‌స్టేషన్ నుండి ఏర్పాటు చేసి గ్రామాల్లో ప్రజలకు విద్యుత్ అసౌకర్యం కలగకుండా చొరవ తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా వుందన్నారు. దీనిపై విద్యుత్ ఉన్నతాధికారులు స్పందించి సమస్య పరిష్కరించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## ఎలుగుబంటి దాడులో వ్యక్తికి గాయాలు

అమరాపురం, జూన్ 10 ప్రభాతవార్త :



ఎలుగ ుబంటి దాడిలో గాయ పడిన దృశ్యం

మండలంలోని కాచికుంట గ్రామంలో శివన్న అనే వ్యక్తి సోమవారం తెల్లవారుజామున ఎలుగుబంటి దాడిలో గాయపడిన సంఘటన చోటు చేసుకుంది. వివరాలు ఇలా వున్నాయి. తెల్లవారుజామున బహిర్భూమికి చెరువు వద్దకు వెళ్లిన శివన్న శబ్దం రావడంతో భయడపి వెనక్కు తిరుగుతుండగా ఒక్కసారి వచ్చి పైకి దూకి ఎలుగుబంటి గాయపరిచినట్లు ఆయన పేర్కొన్నారు. భారీ శబ్దం రావడంతో కుక్కలు మొరగడంతో ఎలుగుబంటి పారిపోయినట్లు ఆయన తెలిపారు. తక్షణం హేమావతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లి చికిత్స చేయించినట్లు కుటుంబసభ్యులు తెలిపారు. ఈ ప్రాంతంలో ఎలుగుబంట్ల సంచారం అధికంగా వున్నాయని సంబంధిత అధికారులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని గ్రామ ప్రజలు పేర్కొంటున్నారు.

## ఘనంగా నందమూరి బాలకృష్ణ జన్మదిన వేడుకలు

అమరాపురం, జూన్ 10 ప్రభాతవార్త:



బాలకృష్ణ జన్మదిన వేడుకల దృశ్యం

మండల కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ జన్మదిన వేడుకలను సోమవారం ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలు కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను నిర్వహించారు. అనంతరం మిఠాయిలు పంచారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గణేష్, మండల ప్రధాన కార్యదర్శి గౌడనకుంట జయరామప్ప, ఎస్‌సి సెల్ నియోజకవర్గం అధ్యక్షులు జయకుమార్, అమరాపురం తెలుగుయువత అధ్యక్షులు నాగరాజు, వాల్మీకి సాధికారిక సభ్యుడు మంజునాథ్, సీనియర్ నాయకులు బంగారుపాళ్యం తిప్పేస్వామి, రాష్ట్ర దాసరి సాధికారిక సభ్యుడు దాసరి రవి, మాజీ ఎంపిటిసి చంద్రప్ప, హనుమంతు, తుమ్మడేపల్లి హనుమంతరాయప్ప, వీరక్యాతప్ప, మండల ఎస్‌సి సెల్ అధ్యక్షులు చెన్నప్ప, గురు సిద్ధప్ప, నిరంజన్, మైనార్టీ నాయకులు దాదాపీర్, రఘు, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని కలిసిన వైకాపా నాయకులు

అమరాపురం, జూన్ 10 ప్రభాతవార్త :



మాజీ మంత్రిని కలిసిన నాయకులు

మడకశిర నియోజకవర్గం సీనియర్ వైసిపి నాయకులు మాజీమంత్రి, ప్రస్తుత ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఇందులో భాగంగా వైసిపి తరుపున ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసి ఓటమి చెందిన ఈరలక్కప్ప, వైకాపా జిల్లా ప్రధాన కార్యదర్శి జిబి శివకుమార్, గుడిబండ సర్పంచు కరుణాకర్‌గౌడ్‌లు మాజీ మంత్రిని కలిసి పార్టీ స్థితిగతులపై చర్చించారు. మడకశిర అసెంబ్లీ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి గట్టి పోటీ ఇచ్చి స్వల్ప మెజార్టీతో ఓటమి చవిచూసినట్లు ఓటింగ్ సరళిని కూడా మాజీ మంత్రితో చర్చించారు.

## చేనేపల్లిలో రక్తదాన శిబిరం

చిలమత్తూరు, జూన్ 10 ప్రభాతవార్త :



రక్తదానం చేస్తున్న దృశ్యం

హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ పుట్టినరోజు సందర్భంగా మండలంలోని చేనేపల్లిలో సోమవారం రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసై టీ ప్రాజెక్ట్ డైరెక్టర్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ డిఎపిసియు ఆదేశాల మేర కు చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్ స్కీమ్ వారు ఈ రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ యూత్ బ్లడ్ డొనేషన్ క్యాంపులో డోనర్స్ సహాయంతో 20 యూనిట్ల రక్తం సేకరించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో చైల్డ్ ఫండ్ ఇండియా జిల్లా రిసోర్స్ పర్సన్ రమేష్‌యాదవ్, పెనుకొండ సిహెచ్‌సి బ్లడ్ స్టోరేజ్ సెంటర్ ఎటిలు నందకుమార్, సాహీరభాను, టిడిపి నాయకులు నందీశప్ప, అశ్వత్థ, మల్లికార్జున, చేనేపల్లి జయప్ప, నాగరాజు, హరి, శ్రీనివాసులు, చౌడపప, తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు ఉచితంగా విత్తన పంపిణీ

గుత్తి, జూన్ 10 ప్రభాతవార్త : మండల వ్యాప్తంగా షెడ్యూల్ ఉపకులాల ప్రణాళిక మేరకు సోమవారం రేకులకుంట మరియు ఆచార్య ఎన్‌జి రంగా విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో రైతులకు ఉచితంగా విత్తన పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కరిడికొండ గ్రామంలో 40 మంది రైతులకు 2 కిలోల కందులు, 2 కిలోల సజ్జలను పంపిణీ చేశారు. అనంతరం అధిక దిగుబడి సాధించేందుకు రైతులకు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయాధికారి ముస్తాక్‌అహమ్మద్, శాస్త్రవేత్తలు నటరాజ్, లక్ష్మణ్, మాధవీలత, నాయకులు ప్రతాప్, రవితేజ రవి, ప్రభాకర్‌నాయుడు, రమేష్, చెన్నకేశవస్వామి, సుధాకర్‌నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

03ATP10_03ATP10.qxd 10-06-2024 PM 11:43 Page 1



## ప్రతి రైతుకు విత్తన కాయలు అందే విధంగా చర్యలు తీసుకోండి



ఎమ్మెల్యే కందికుంటకు పూల బొకేను అందజేస్తున్న వ్యవసాయ అధికారి సుబ్బారావు

కదిరి, జూన్ 10 ప్రభాతవార్త

కరువుకు నిలయమైన కదిరి ప్రాంతంలో ఎక్కువశాతం మంది రైతులు వేరుశనగ పంటపై ఆధారపడి జీవిస్తున్నారని, ప్రభుత్వం సబ్సిడితో పంపిణీ చేసే వేరుశనగ విత్తన కాయలు ప్రతి రైతుకు అందే విధంగా చర్యలు తీసుకోవాలని కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ సూచించారు. సోమవారం స్థానిక ఎమ్మెల్యే నివాసంలో సత్యసాయి జిల్లా వ్యవసాయ అధికారి సుబ్బారావు, స్థానిక ఏడిఏ సత్యనారాయణ, తలుపుల వ్యవసాయ అధికారి సాదాబ్లు నూతనంగా ఎంపికైన ఎమ్మెల్యేకు పూల బొకేను అందజేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ అధికారులతో మాట్లాడుతూ.. జిల్లా వ్యాప్తంగా ఎన్నివేల క్వింటాళ్లు కేటాయించారు, ఇప్పటి వరకు వచ్చిన విత్తన కాయలు ఎన్నిఅని ఆరాతీశారు. ప్రతి రైతు పంట సాగు చేసే విధంగా చర్యలు తీసుకోవడంతోపాటు క్రాప్ బుకింగ్‌ను నమోదు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే కంది కుంట అధికారులకు సూచించారు.

## కొండకమర్ల సంతగేటు వేలం వాయిదా



సంతగేటు వేలం నిర్వహిస్తున్న అధికారులు

ఓబుళదేవరచెరువు, జూన్ 10, ప్రభాతవార్త : మండల పరిధిలోని కొండ కమర్లలో కూరగాయల క్రయవిక్రయాల కోసం ఏర్పాటు చేసిన సంతగేటు వేలం వాయిదా పడినట్లు ఈఓఆర్‌డి రాజశేఖర్ తెలిపారు. సోమవారం పంచాయితీ కార్యాలయంలో సర్పంచ్ అల్లాపల్లి శ్రావణి ఆధ్వర్యంలో పంచాయితీ కార్యదర్శి విశ్వనాథ్‌రెడ్డి దరావత్తు రుసం చెల్లించిన ఔత్సాహికులు, స్థానిక ప్రజల సమక్షంలో వేలం పాట నిర్వహించారు. కాగా గత యేడాది సంత గేటు వేలం ద్వారా రూ 390000 ప్రభుత్వానికి ఆదాయం సమకూరింది. అయితే ఈ మొత్తాన్నే ప్రభుత్వం నిర్ణయాత్మక ధరగా ప్రకటించింది. ఈ క్రమంలో 2024 మార్చి 31తో సంత గేటు కాలం ముగిసిందని, ఎన్నికల కోడ్ అమలులో ఉడడంతో దాదాపు 10 వారాలు పంచాయితీ అధికారులు సంత గేటు వసూళ్లు చేపట్టారు. కాగా 2025 మార్చి 31తో సంత గేటు కాల పరిమిత ముగుస్తుందని అధికారులు షరతులు విధించడంతో వేలంపాట పాడేందుకు వచ్చిన వారు ఖంగుతిన్నారు. ఈ క్రమంలోనే అధికారులు వేలం పాట నిర్వహించారు. యల్లేశ్వర్ అను వ్యక్తి రూ 330000కు హెచ్చు వేలం పాట పాడాశారు. ఇతరులు ఎవరూ అంతకు ఎక్కువగా వేలం పాట పాడేందుకు ఉత్సాహం కనబరచపోవడంతో సంతగేటు వేలం వాయిదా పడ్డట్లు అధికారులు ప్రకటించారు. ఉన్నతాధికారులకు విషయాన్ని తెలియచేసి వారి ఉత్తర్వుల మేరకు మరోసారి వేలంపాట నిర్వహించేందుకు ఓ తేదీని ప్రకటిస్తామని అధికారులు స్పష్టం చేశారు.

## వర్షం వస్తే వాగే..!



పెద్దపేటలో జలమయమైన రాష్ట్రీయ రహదారి

యాడికి(తాడిపత్రి), జూన్10, ప్రభాతవార్తః అధికారుల నిర్లక్ష్యం, దూరదృష్టి లోపంతో వాహన చోదకులకు కష్టాలు తప్పడం లేదు. యాడికి-రాయలచెరువు మధ్యన పెద్దపేట గుండా వెళ్లే రాష్ట్రీయ రహదారి వానొస్తే చాలు వాగులా మారుతోంది. పెద్దపేట ఎస్సీ కాలనీ సమీపంలో రహదారి మడుగులా మారుతోందని, వాహనాల రాకపోకలకు, చోదకులకు తీవ్ర ఇబ్బందికరంగా మారిందని స్థానికులు వాపోతున్నారు. గత రెండేళ్లుగా ఈ దుస్థితి ఇలాగే కొనసాగుతున్నా పట్టించుకునేనాథుడే కరవయ్యారని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నెలల తరబడి వర్షపు నీరు నిలువ ఉంటుండటంతో దోమలతో, దుర్వాసనతో వేగలేకపోతున్నామని వారు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా పంచాయతీ అధికారులు స్పందించి శాశ్వత పరిష్కారం చూపాలని గ్రామస్థులు పేర్కొంటున్నారు.

## బెంగళూరులో నెయ్యి దొంగతనం : దుండగుడు పరారీః

బెంగళూరు,జూన్10,ప్రభాతవార్త ప్రతినిధి : బెంగళూరు నగరంలో ఇటీవల పెద్దపెద్ద షాపింగ్ మాల్స్ నుంచి నెయ్యిను దొంగిలిస్తున్న పలు కేసులు వెలుగుచూశాయి.పోలీసులు తెలిపిన వివరాల మేరకు స్థానిక అన్నపూర్ణేశ్వరి నగర లోని ఒక షాపింగ్‌మాల్‌కు నెయ్యి కొనుగోలు చేసేందుకు వచ్చిన అగంతుకుడు సుమారు 20కిలోల నెయ్యిను మాల్‌లో సేకరించి తన బ్యాగులో భద్రపరచుకున్నాడు.తన ఇంట్లో శుభకార్యం కోసం నెయ్యి అవసరం అని చె ప్పిన అగంతుకుడు మాల్‌నుంచి నెయ్యిను సేకరించిన తరువాత బిల్లు కోసం వేచి ఉన్నాడు.ఈలోపు షాపు ఓనరు నెయ్యి ధరను లెక్కిస్తుండగా అదును చూసుకున్న అగంతుకుడు షాపు బయట స్కూటర్‌పై వేచి ఉన్న మరో యువకుడితో కలసి నెయ్యి ప్యాకెట్లతో పరారయ్యాడు.

ఇలాగే 15రోజుల కిందట కెంగేరి సమీపంలోని కొమ్మఘట్ట వద్ద ఒక షాపింగ్ మాల్‌కు వెళ్లిన యువకుడు అక్కడ కూడా 15కిలోల నెయ్యిను కొనుగోలు చేస్తామని నెయ్యి ప్యాకెట్లను సేకరించి బిల్లు చెల్లించకుండా వాహనంపై ఉడాయించాడు.దీంతో షాపు ఓనర్ విస్తుపోయాడు.

## పంచముఖ కవచాలంకరణలో శ్రీబుగ్గరామలింగేశ్వరుడు




శ్రీబుగ్గరామలింగేశ్వరస్వామిని అలంకరించిన దృశ్యం

తాడిపత్రిఅర్బన్, జూన్ 10 ప్రభాతవార్త

పట్టణ సమీపంలోని పెన్నానది తీరాన వెలసిన శ్రీబుగ్గరామ లింగేశ్వరస్వామి సోమవారం పంచముఖ కవచాలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం స్వామి వారికి ఆలయ ప్రధాన అర్చకులు శంకరయ్య శర్మ, గిరిశర్మలు పంచామృ తాభిషేకాలు నిర్వహించి వివిధ రకాల పుష్పాలతో ప్రత్యే క ంగా అలంకరించారు. అదేవిధంగా శ్రీరాజ రాజేశ్వరిదేవి అమ్మవారిని అర్చకులు చంద్ర శేఖర్‌శర్మ, నందుస్వామి, రామకృష్ణ శర్మలు వివిధ రకాల పుష్పాలతో ప్రత్యేకంగా అల ంకరించి కుంకుమార్చనలు తదితర పూ జా కార్యక్రమాలు నిర్వహించారు. అదేవి ధంగా శ్రీసీతారామలక్ష్మణ ఆంజనేయస్వామికి, నవగ్రహాలకు అర్చకులు మహే ష్‌శర్మ, రవిశర్మ, తేజ స్వామి, గంగాధర్‌శర్మలు ప్రత్యేక పూజలు నిర్వ హిం చారు. పెద్దఎత్తున భక్తులు ఆలయానికి చేరుకుని స్వామివారిని, అమ్మవారిని దర్శించుకున్నారు.

## పంట సాగుపై రైతులకు అవగాహన



రైతులకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

పుట్లూరు, జూన్ 10 ప్రభాతవార్త

ఖరీఫ్ పంట సాగుపై ఆత్మ పిడి మద్దిలేటి, రైతు శిక్షణ కేంద్రం ఎడిఎ శైలజ, మండల వ్యవసాయాధికారి కాత్యాయిని సోమవారం పుట్లూరు రైతు భరోసా కేంద్రంలో ఆర్‌బికె సిబ్బ ంది, రైతులతో సమావే శాన్ని ఏర్పాటు చేసి అవగాహన కల్పించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ఏడాది సరైన సమయంలో వర్షాలు పడుతున్న నేపథ్యంలో వర్షం నీరు భూమిలోకి ఇంకిపోయేలా రైతులు పొలాలను దుక్కి చేసుకోవాలన్నారు. వేరుశనగ, కంది, ఆముదం పంటల సాగులో అధిక దిగుబడులు ఇచ్చే మేలై న రకాల విత్తనాలను ఉపయోగించుకోవాలని సూచించారు. సాగు ముందు తప్పని సరిగా విత్తనశుద్ధి చేసుకోవాలని సూచించారు. రైతులకు నిరంతరం అందు బాటులో వుంటూ పంట సాగులో ఎప్పటికప్పుడు రైతులకు అవస రమైన సూచనలు ఇవ్వాలన్నారు. అనంతరం కలుపు నివారణ, ఎరువుల వినియోగం, పురుగుమందుల వాడకం, తదితర విషయాలపై రైతులకు అవగాహన కల్పించారు.

## వీరప్పగారిపల్లిలో అంగన్వాడీ కేంద్రాం తెరవాలి



సిడిపిఓకు వినతిపత్రం ఇస్తున్న గ్రామస్తులు

ఓబుళదేవరచెరువు, జూన్ 10, ప్రభాతవార్త : మండల పరిధిలోని కొండకమర్ల పంచాయితీ వీరప్పగారిపల్లిలో అంగన్‌వాడీ కేంద్రం మూతపడిందని ఆ కేంద్రాన్ని తెరిపించి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కోరుతూ సిడిపిఓ వరలక్ష్మికి ఆ గ్రామస్తులు ఫిర్యాదు చేశారు. సోమవారం స్థానిక సిడిపిఓ కార్యాలయంలో గ్రామస్తులు ఆంజనేయులు, రామచంద్ర, జాకీర్ అహ్మద్‌లు సిడిపిఓకు వినతిపత్రం అందచేశారు. అంతే కాకుండా అంగన్వాడీ వర్కర్‌పై పోలీస్ కేసులు ఉన్నప్పటికి ఆమెకు పోస్టింగ్ ఇచ్చారని ఈ విషయంపై చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా వారు సిడిపిఓను కోరారు.

# కర్ణాటక వార్తలు

## మైసూరులో వీరశైవమఠం స్వామీజిని హత్య చేసిన దుండగుడు పరారీః



దుండగుడి చేతిలో హతం అయిన శివానంద స్వామి ( ఫైల్ పోటో )

మైసూరు,జూన్10,ప్రభాతవార్త ప్రతినిధి : మైసూరులోని బన్నూ రురోడ్డులో ఉన్న అన్నదానేశ్వర మఠం స్వామీజిను ఆయన సహా యకుడు ఘోరంగా మారణా యు ధ తో హత్య చేసి పరారయ్యాడు. పోలీసులు తెలిపిన వివరాల మేర కు అన్నదానేశ్వ రమఠం స్వామి శివానందస్వామిని ఆయన అను చరుడు రవి ఘోరంగా హత్యచేశాడు.స్వామీజి హత్యకు కారణాలు తెలి యలేదు. మఠా ధిపతిని హత్య చేసి పరారైన దుండగుడిని పోలీసులు కొద్దిగంటల్లోనే పట్టుకున్నారు. ఈమేరకు మైసూరు టౌన్ పోలీసు స్టేషన్‌లోకేసు నమోదు అయ్యింది.

## కరవు కాలంలోను కర్ణాటకలో లోడ్‌షెడ్డింగ్ వేయకుండా విద్యుత్ ఇచ్చాం : కె జె.జార్జి



మాట్లాడిన ఇంధనశాఖ మంత్రి కెజె.జార్జి

బెంగళూరు, జూన్ 10,ప్రభాతవార్త ప్రతినిధి : కర్ణాటకలో ఈ వేసవిలో ఎక్కడా లోడ్‌షెడ్డింగ్ పెట్టకుండా అన్నిచోట్ల సమర్థవంతంగా కరెంటు అందించా మని ఇంధనశాఖ మంత్రి కెజె.జార్జి చెప్పారు.ఆయన సోమవారం బెంగళూరు విధానసౌధలో విలేకరు ల సమావేశంలో మాట్లాడారు.ఎన్ని ఇబ్బందులు వచ్చినా కూడా లోడ్‌షె డ్డింగ్ పెట్టకుండా వేసవిలో విద్యు త్‌ను సరఫరా చేశామని తెలియజే శారు.విద్యార్థుల పరీక్షల సమయ ంలో కూడా ఎక్కడా లోడ్ షెడ్డింగ్ అమలు కాలేదన్నారు.ఈ వేసవిలో మార్చి12 ఒక్క రోజులోనే 17220మెగావాట్ల విద్యుత్ ఖర్చు అయ్యిందని చెప్పారు.కాగా ఏప్రిల్ 5వ తేదీన ఒక్కరోజులోనే 330మిలియన్ యూనిట్ల విద్యుత్ సరఫరా చేశాము.ఇది కర్ణాటకలో ఒక రికార్డు అని చెప్పారు.గతంలో కర్ణాటకలో ఇంతగా విద్యుత్ వాడకం జరిగిన రోజు లేదన్నారు.వేసవిలో సమర్థమంతంగా విద్యుత్‌ను సరఫరా చేసేందుకు అన్ని జలాశయాల్లో జలవిద్యుత్ కేంద్రాల వద్ద నీటిని స్టాకు చేసి మితంగా వాడి విద్యుత్ అవసరాలను తీర్చామని మంత్రి చెప్పారు.కర్ణాటకలో 200 యూనిట్ల వరకు ఉచిత్ విద్యుత్‌ను కోటీ 23లక్షల కుటుంబాలకు ప్రతీనెలా ఉచితంగా అందిస్తున్నట్లు చెప్పారు. ఏరోజు కూడా విద్యుత్ నిలిపివేత జరగలేదని చెప్పారు.రాష్ట్రంలోని బొగ్గువిద్యుత్ కేంద్రాల ద్వారా జనవరి నుంచి మేనెలాఖరు వరకు నిత్యం 2వేల మెగావాట్ల విద్యుత్ సరఫరా చేశామని చెప్పారు.ఏ ఒక్కరోజు కూడా థర్మల్‌విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగలేదని చెప్పారు.వచ్చే రోజుల్లో రైతుల పంపుసెట్లకు సరిపడా విద్యుత్ అందించేందుకు సర్కారు అన్ని ఏర్పాట్లు చేసుకుందని తెలిపారు.

## లోక్‌సభ ఎన్నికల్లో ఓటమి గురించి చర్చించేందుకు కాంగ్రెస్‌సభలు : డికె.శివకుమార్.



మాట్లాడుతున్న కాంగ్రెస్ అధ్యక్షుడు డికె.శివకుమార్.

బెంగళూరు, జూన్ 10,ప్రభాతవార్త ప్రతినిధి :తనతో చేర్చి లోక్‌సభ ఎన్నికల్లో కర్ణాటకలో వివిధ నియో జకవర్గాల్లో కాంగ్రెస్ ఓటమి కారణాలపై పార్టీ ఎంఎల్‌ఎలతో పరిశీలనసభలు నిర్వహిస్తు న్నా మని దీనికి బాధ్యులైన వారిపై మరింత భారం పెట్టి పార్టీను సన్నద్ధం చేస్తామని కెపిసిసి అధ్యక్షుడు డికె.శివకుమార్ చె ప్పారు.

ఆయన సోమవారం బెం గళూరులో సిఎం బెంగళూరు ఎంఎల్‌ఎలతో సమావేశమైన తరువాత మీడియాతో మాట్లా డారు.లోక్‌సభ ఎన్నికల్లో పార్టీ అనుకున్నంతగా సీట్లు రాలేదు.ఇంఛార్జీ మంత్రులు జవాబ్దారితనంతో పనిచేసి ఉంటే ఇంకా సీట్లు గెలిచేవారమని చెప్పారు.పార్టీ ఓటమికి ఎవ్వరిని బాధ్యులు చేయకుండా సమిష్టిగా బాధ్యత వహించుకుంటామని చెప్పారు.

దీనిపై ఎంఎల్‌ఎలు కానీ మంత్రులు కానీ అనవసరంగా నోరు పారేసుకోవద్దని హితవు పలికారు.

పార్టీ ఈసారి 9సీట్లను గెలుచు కుంది.బెంగళూరు రూరల్‌లో పార్టీ ఓటమికి నేను బాధ్యుడిని అవుతాను. అలాగే ఇతర జిల్లాల్లో కాంగ్రెస్ నాయకుల పనితీరు గురించి త్వరలో స్క్రీనింగ్ చేస్తామని అన్నారు.కాంగ్రెస్‌పార్టీ అధికారయు తం గా అన్ని విషయాలను జాగ్రత్తతో మాట్లాడాలని మంత్రులకు నాయకులను కోరారు.

## బెంగళూరు రూరల్ జిల్లాలో రోడ్డు ప్రమాదం వృద్ధురాలు మృతి :

బెంగళూరు,జూన్10,ప్రభాతవార్త ప్రతినిధి : బెంగళూరు గ్రామీణ జిల్లా దొడ్డబళ్లాపుర వద్ద సోమవారం వేకువజామున గుర్తుతెలియని వాహనం ఒక వృద్ధురాలిను ఢీకొట్టడంతో వృద్ధురాలు అక్కడికక్కడె మృతి చెందింది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు ఇవాళ తెల్లవారుజామున వృద్ధురా లు రోడ్డు దాటు తుండగా వేగంగా వచ్చిన వాహనం వృద్ధురాలిని డీకొట్టింది.వృద్ధురాలు వివరాలను పోలీసులు సేకరిస్తున్నారు.ఈమేరకు దొడ్డబళ్లాపుర పోలీసు స్టేషన్‌ల కేసు నమోదు అయ్యింది.

## మహిళాపై అత్యాచారం కేసులో కస్టడీ ముగిసిన ప్రజ్వల్ సెంట్రల్‌జైల్‌కు తరలింపు :



.బెంగళూరు కోర్టు నుంచి సెంట్రల్ జైల్‌కు తరలిస్తున్న పోలీసులుః

బెంగళూరు,జూన్10,ప్రభాతవార్త ప్రతినిధి : కెఆర్‌నగర్ మహిళాపై అత్యాచారం జరిపిన కేసులో ప్రజ్వల్‌రేవణ్ణ సిట్ కస్టడీ ఇవాళ్టితో ముగిసిపోవటంతో న్యాయస్థానం ఆయన్ని సోమవారం ఈనెల 24వరకు న్యాయాంగ కస్టడీకు అప్పగిస్తూ ఆదేశించింది.దీంతో ప్రజ్వల్‌ను సిట్ పోలీసులు పరప్పన అగ్రహారలోని సెంట్రల్‌జైల్‌కు తరలించారు.మే31న సిట్ పోలీసులు ప్రజ్వల్‌ను తమ అదుపులోనికి తీసుకున్నారు.ఈయనకు రెండుసార్లు కస్టడీను పొడిగించిన బెంగళూరు ప్రజాప్రతినిధుల న్యాయస్థానం ఈరోజు న్యాయాంగ కస్టడీకు అప్పగించింది.పరప్పనఅగ్రహార సెంట్రల్‌జైల్లోఈనెల 24వరకు ప్రజ్వల్ జైలుశిక్ష అనుభవిస్తారు.ఈయన పెట్టుకున్న బెయిల్ పిటీషన్‌ను న్యాయస్థానం కొట్టివేసి జ్యూడిషియల్ కస్టడీకు అప్పగిస్తూ ఆదేశాలు జారీ చేసింది.

## బెంగళూరు బన్నేరుఘట్ట పార్కులో నెలాఖరులోగా చిరుతపులల సఫారి ప్రారంభిస్తాం : మంత్రి ఈశ్వర ఖండ్రే

బెంగళూరు, జూన్ 10,ప్రభాతవార్త ప్రతినిధి : జూన్ నెలాఖరులోగా నగరంలోని బన్నేరుఘట్ట జైవిక ఉద్యానవనం లో చిరుతపులుల సఫారిను ప్రారంభిస్తామని అటవీశాఖ మంత్రి ఈశ్వర ఖండ్రె చెప్పారు.ఆయన సోమవారం బెంగళూరులో విలేకరులతో మాట్లాడారు.ఇప్పటికే ఇక్కడ పులి సింహాల సఫారి నిర్వహిస్తు న్నాము.వీటికితోడుగా చిరుతపులల సఫారి కూడా ప్రారంభిస్తాము.మైసూరులోని చామరాజేంద్ర జూలో అక్వేరియాన్ని ప్రవేట్ భాగస్వామ్యంలో నిర్మించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. రాష్ట్రంలోని ప్రేక్షణీయ స్థలాల్లో ఉదాన్యవనాల పెంపు నిర్వహణ గురించి ప్రవేట్ పబ్లిక్ భాగస్వామ్యాల పట్ల చర్చలు జరుగుతున్నాయని ఒక ప్రశ్నకు బదులిచ్చారు.

## తుమకూరు జిల్లాలో రోడ్డు ప్రమాదం మోటార్‌సైకిలిస్టు మృతి :

తుమకూరు,జూన్10,ప్రభాతవార్త ప్రతినిధి : తుమకూరు జిల్లాలో సోమవారం సంభవించిన రోడ్డు ప్రమాదంలో ఒక మైటార్‌సైకిల్‌ను జీపు ఢీకొట్టడంతో మోటార్ సైకిలిస్టు అక్కడికక్కడె మృతి చెందాడు.పోలీసులు తెలిపిన వివరాల మేరకు జిల్లాలోని తిపటూరు పట్టణంలో ఇవాళ ఉదయం కల్పతరు గ్రామీణ బ్యాంక్ సెంటర్‌లో మోటార్‌పైకిల్‌పై వెళుతున్న గోపీ అనే యువకుడిని ఎదురు నుంచి వచ్చిన జీపు ఢీకొట్టడంతో యువకుడు స్థలంలనే మృతి చెందాడు.పోలీసులు జీపు డ్రయివరును అదుపులోనికి తీసుకున్నారు.ఈమేరకు తిపటూరులో కేసు నమోదు అయ్యింది.

## బ్రాండ్ బెంగళూరు నిర్మాణానికి నగర ఎంఎల్‌ఎలు కృషి చేయాలి : సిఎం సిద్ధరామయ్య



నగరంలోని కాంగ్రెస్ ఎంఎల్‌ఎలతో సిఎం సమావేశం

బెంగళూరు, జూన్ 10. ప్రభాతవార్త ప్రతినిధి : బెంగ ళూరు నగరంలోనికి పారిశ్రా మి క పెట్టుబడులు ఆకర్షించే ందు కు నగర శాసన సభ్యులు బాధ్యతతో పనిచేసి బ్రాండ్ బెంగళూరు సిటీ నిర్మాణానికి మద్దతు ఇవ్వాలని సిఎం సిద్ధరామయ్య కోరారు.ఆయన సోమ వారం బెంగళూరులో నగర ఎంఎల్‌ఎలతో సమావేశమై చర్చించారు.ఇటీవల జరిగిన లోక్‌సభ ఎన్నికల్లోను నగర కాంగ్రెస్ ఎంఎల్‌ఎలు సమిష్టిగా పనిచే సినా కూడా ఫలి తాలు సరిగ్గా రాకపోవటం పట్ల సిఎం ఎంఎల్‌ఎలను మెచ్చరిం చారు.వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో అందరూ కలసికట్టుగా పనిచేసి పార్టీని గెలిపించాలని మనవి చేశారు.నగరంలో కురిసిన వానలకు పాడైపోయిన రహదారులను బాగుచేయాలని బిబిఎంపి అధికారులకు సిఎం సూచిం చారు.సభలో ఉపముఖ్యమంత్రి డికె.శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

**CHANGE OF NAME**

PARISE LALITHA (old name) W/O S.Vekatesulu H.No:10-02-181 Ranga Street, Uravakonda 515812. Changing My Name From PARISE LALITHA (old name) To **SANDHA LALITHA DEVI** (new name) ofter marriage, Hence Forth. I will be called and known as **SANDHA LALITHA DEVI** for all Purposes and transactions.

## కొప్పళ్ నగరంలో విద్యుత్ షార్టుసర్క్యూట్ వలన ట్రాక్టర్ షోరూం దగ్ధం :

కొప్పళ్,జూన్10,ప్రభాతవార్త ప్రతినిధి : కళ్యాణకర్ణాటక ప్రాంతంలోని కొప్పళ్ జిల్లా కొప్పళ్ పట్టణంలో సోమవారం వేకువజామున ఒక ట్రాక్టర్ షోరూంలో విద్యుదాఘాతం సంభవించి లక్షలాది రూపాయల ట్రాక్టర్లు తగలబడిపోయాయి. పోలీసులు తెలిపిన వివరాల మేరకు కొప్పళ్ పట్టణంలో వసంతరావు పాటిల్ అనే యజమానికి చెందిన ట్రాక్టర్ షోరూంలో వేకువజామున విద్యుత్ షార్ట్ సర్క్యూట్ జరిగి మంటలు లేచాయి.దీంతో షోరూం లోని 15ట్రాక్టర్లు అగ్నిమంటల్లో కాలిపోయాయి.లక్షలాది రూపాయల్లో ఆస్తి నష్టం సంభవించిందని పోలీసులు తెలిపారు.

04ATP10_04ATP10.qxd 11-06-2024 AM 12:28 Page 1



# హోరెత్తిన బాలయ్య బర్త్‌డే సంబరాలు

హిందూపురం, జూన్ 10 ప్రభాతవార్త

ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ పుట్టినరోజు సోమవారం వున్న సంద ర్భంగా కార్యకర్తల కోరిక మేరకు ఈ సారి హిందూపురంలో స్వయంగా బాలయ్య వుండడంతో అభిమానులు, టిడిపి శ్రేణుల ఆనందానికి అవదులు లేకుండా పోయిందీ. 64వ జన్మదినం సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే బాలయ్య క్యాంపు కార్యాలయానికి భారీ గా పార్టీ శ్రేణులు తరలివచ్చారు. తొలుత ఎమ్మెల్యే కార్యదర్శులు డాక్టర్ సురేంద్ర, శ్రీనివాసరావు, బాలాజీ పుష్పగుచ్ఛం అందచేసి శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ సీనియర్ నేత జెఈ వెంకట స్వామి, మున్సిపల్ మాజీచైర్మన్ అనిల్‌కుమార్, జెవి వేణు గోపాల్, త్రిమూర్తి పూల మాలలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఆ పార్టీ నాయకులు ఎస్.మంగేష్ క్రేన్ సాయంతో గజమాలను బాలయ్యకు వేసి సన్మానించారు. అదే విధంగా పార్టీ జిల్లా అధ్యక్షులు కొల్లకుంట అంజ నప్ప, పార్లమెంట్ మీడియా కో ఆర్డినేటర్ చంద్రమోహన్‌యాదవ్, మున్సిపల్ కౌన్సిలర్లు డిఇ రమేష్, రాఘవేంద్ర, సతీష్, తదితరులు వేర్వేరుగా బాలయ్యను సన్మానించారు. అదేవిధంగా అనంతపురం ఎంపి అంబికా లక్ష్మినా రాయణ, జిల్లా ఎస్‌పి మాధవరెడ్డి, మండల కన్వీనర్ అశ్వ ర్థరెడ్డి, కొడికొండ బాలాజీ, నియోజకవర్గం వ్యాప్తంగా నాయకులు, కార్యకర్తలు శుభాకాంక్షలు తెలిపారు.


బాలయ్యను సత్కరిస్తున్న జెవిఎస్ కుటుంబీకులు


శుభాకాంక్షలు తెలుపుతున్న చంద్రమోహన్


గజమాలతో మంగేష్


కౌన్సిలర్ల శుభాకాంక్షల దృశ్యం

# బాలయ్య సినిమాల్లోనే కాదు రాజకీయాల్లోకూడా హీరోనే

## - ఆయన సేవలు వెలకట్టలేనివి..ముున్ముందు మరిన్ని విజయాలు సాధించాలి
## - నందమూరి బాలయ్య జన్మదిన వేడుకల్లో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

అనంతపురం అర్బన్, జూన్ 10 ప్రభాతవార్త

సినీనటుడు, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ సినిమాల్లోనే కాకుండా రాజకీయాల్లో కూడా హీరోనేనని అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. హైదరా బాద్‌లోని తన నివాసంలో బాలకృష్ణ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. తన నివాసంలో కుటుంబ సభ్యులు, సన్ని హితుల మధ్య నందమూరి బాలకృష్ణ జన్మదిన వేడుకలు జరి గాయి. కేక్ కట్‌చేసి సంబరాలు చేసుకున్నారు. అలాగే అనంత పురం అర్బన్ నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో కూడా ఘనంగా బాలకృష్ణ పుట్టిన రోజు వేడుకలు నిర్వహించారు. అర్బన్ నియోజకవర్గానికి చెందిన ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చి, ఈ వేడుకల్లో పాల్గొన్నారు. పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు చేసుకు న్నారు. ఈ సందర్భంగా దగ్గుపాటి మాట్లాడుతూ.. హిందూపురం నుంచి వరుసగా మూడు సార్లు గెలిచి హాట్రిక్ సాధించిన రియల్ హీరో బాలకృష్ణ అన్నారు. సినిమా రంగంలోకి ఆయన ఎవరూ అందుకోలేని ఎత్తులో ఉన్నా రన్నారు. ఇప్పటికీ యువ హీరోలతో పోటీ పడుతూ ఆయన సాధిస్తున్న విజయాలు అభిమానులకు వినోదాన్ని సంతోషాన్నిస్తున్నాయ న్నారు. తెలుగు ప్రజల గుండెల్లో ఎన్టీఆర్ తరహాలో నందమూరి బాలకృష్ణ కూడా చెరగని ముద్ర వేసుకున్నారన్నారు. అనంతపురం అర్బన్ టిడిపి కార్యాలయంలో జరిగిన బాలకృష్ణ జన్మదిన వేడుకల్లో మాజీ మేయర్ స్వ రూప, టిడిపి రాష్ట్ర కార్యదర్శులు బుగ్గయ్య చౌదరి, ఆదినారాయణ, పార్లమెంట్ మీడియా కోఆర్డినేటర్ కూచిహరి, టిడిపి మాజీ నగర అధ్యక్షులు కృష్ణ కుమార్, టిడిపి నాయకులు గంగారామ్, తెలుగు యువత రాష్ట్ర అధి కార ప్రతినిధి లక్ష్మినరసింహా, టిఎన్ టియుసి జిల్లా అధ్యక్షులు పోతల లక్ష్మి నరసింహులు, తెలుగు దేశం పార్టీ నాయకులు చెన్నప్ప, గోళ్ల సుధాకర్‌నాయుడు, కాకర్ల ఆదినారా యణ, సంగా పవన్ తెలుగు దేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



బాలకృష్ణ జన్మదిన వేడుకల సందర్భంగా కేక్‌కట్ చేస్తున్న ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

# ఆర్డిటితోనే..మహిళాసాధికారత సాధ్యం

## - మహిళా సాధికార డైరెక్టర్ విశాల ఫెర్రర్

కంబదూరు, జూన్ 10 ప్రభాతవార్త

ఆర్డిటితోనే మహిళా సాధికారత సాధ్యమవుతుందని ఆర్డిటి మహిళా సాధికారత డైరెక్టర్ విశాల ఫెర్రర్ పేర్కొన్నారు. కంబదూరు మండల కేంద్ర ంలో ఆర్డిటి మహిళా సంఘాలు ఏర్పాటు చేసుకున్న స్త్రీ శక్తి మహిళా పరస్ప ర సహాయ సహకార మినీ బ్యాంకును సోమవారం ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ పాఠశాల ఆవరణంలో ఏర్పాటు చేసిన మహి ళా సంఘాల సమావేశంలో విశాల ఫెర్రర్ మాట్లాడుతూ.. ఆర్డిటి ఆధ్వర్య ంలో ఇప్పటికే మహిళలకు పలు సేవా కార్యక్రమాలు అందిస్తున్నామన్నారు. అయితే మరో అడుగు ముందుకేస్తూ మహిళలను ఆర్థికంగా అభివృద్ధి చెంద డానికి స్వయం సహాయ సహకార పొదుపు సంఘాల ద్వారా ఆర్థిక ఇబ్బం దులు తొలగించుకునేందుకు ఈ బ్యాంకులను ఏర్పాటు చేస్తున్నటు ్ల తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రీజనల్ డైరెక్టర్ సుబ్బారావు, రామాంజి నేయులు, ఏటిఎం నారాయణస్వామి, డబ్ల్యూ ఎస్టిఎల్ సూర్యనారాయణ, సిఓ భాగ్యనంద స్వామి, మహిళా సంఘాలు తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న విశాల ఫెర్రర్


స్త్రీ శక్తి మహిళా సరస్పర సహా య సహకార మినీ బ్యాంకు సిబ్బంది

# .ప్రభుత్వ విద్యా రంగాన్ని కాపాడుకుందాం

## - యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గోవిందరాజులు లింగమయ్య

అనంతపురం న్యూటౌన్, జూన్ 10 ప్రభాతవార్త

రాష్ట్ర విద్యా రంగంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని అలాగే ప్రభుత్వ విద్యా రంగాన్ని సమిష్టి బాధ్యతతో కాపాడుకుందాం అని యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శిలు గోవిందరాజులు లింగమయ్య అన్నారు. సోమవారం యుటిఎఫ్ జిల్లా ఆఫీస్ బేరర్ల సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ.. నూతన ప్రభుత్వం విద్యా రంగంలో నెలకొన్న అనేక సమస్యలను పరిష్కరించాలని అందులో ముఖ్యంగా 117 జీవోను వెంటనే రద్దు చేయా లని ఖాళీగా ఉన్న వేలాది పోస్టులను సుమారు 25వేలకుపైగా ఉపాధ్యాయ పో స్టుల భర్తీ కోసం మెగా డిఎస్సీ నోటిఫికేషన్ ఇవ్వాలని, 3, 4, 5 తరగతుల విలీనంను వెంటనే రద్దు చేయాలని, 1998, 2008 టీచ ర్లకు వెంటనే రెగ్యులరైజ్ చేయాలని, సిపిఎస్‌ను రద్దు చేయసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరిం చాలని వారు కోరారు. ఈ కా ర్యక్ర మంలో కోటేశ్వరరావు మా ట్లా డారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షులు రమ ణ య్య సహా అధ్యక్షులు రామప్ప సరళ జిల్లా కోశాధికారి రాఘవేంద్ర జిల్లా కార్యదర్శి ప్రమీళ అర్జున్ సంజీవ్‌కుమార్ జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గోవిందరాజులు లింగమయ్య

# బ్లేడుతో దాడి..ఇంట్లోకి చొరబడి చోరీ..!

తాడిపత్రి, జూన్ 10, ప్రభాతవార్త: తాడిపత్రి పట్టణంలో సోమవారం పట్టపగలే దొంగలు అలజడి సృష్టించారు. స్థానిక కేవీరెడ్డి నగర్‌లోని నేతాజీ స్కూల్ కరస్పాండెంట్ దస్తగిరి ఇంటిలోకి మధ్యాహ్నం సుమారు 2 గంటల సమయంలో ఇద్దరు వ్యక్తులు చొరబడ్డారు. తాను ఇంటిలో ఉండగా ఆ ఇద్దరు వ్యక్తులు అన్నా అంటూ ఇంటిలోకి వచ్చి నట్లు దస్తగిరి భార్య సరోజమ్మ తెలిపారు. తాను అడ్డుకో బోగా కత్తితో బెదిరించి చేతులపై బ్లేడుతో కోసి మెడలోనూ, చేతులకున్న 12.5 తులాల బంగారు నగలను లాక్కొని వెళ్లిన ట్లు ఆమె వాపోయారు. తాను వారిని అడ్డుకునేందుకు ప్రయత్నించగా తలను గోడకేసి బాది చేతులకున్న 6 బంగారు గాజులు, రెండు బంగారు గొలు సులను లాక్కొని వెళ్లారని ఆమె తెలిపారు. సమాచారమందుకున్న డీఎస్పీ జనార్ధన్ నాయుడు, సీఐ లక్ష్మికా ంత్‌రెడ్డిలు సంఘటనా స్థలానికి చేరుకొని బాధితురాలిని విచారించారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీ సులు తెలిపారు.


బాధితులను విచారిస్తున్న డీఎస్పీ జనార్ధన్‌నాయుడు


సీఐతో వివరాలు ఆరా తీస్తున్న డీఎస్పీ జనార్ధన్‌నాయుడు

# కేజీబివి టీచింగ్ సిబ్బంది అందరినీ రెన్యూవల్ చేయాలి

అనంతపురం న్యూటౌన్, జూన్ 10 ప్రభాతవార్త

సమగ్ర శిక్షా కెజిబివి టీచింగ్ సిబ్బందికి పర్ఫార్మెన్స్ ఇండికేషన్ పేరుతో రెన్యూవల్ చేసే విభాగాన్ని రద్దు చేసి ఇప్పటి వరకు ఏ పద్ధతిలో అయితే రెన్యూవల్ చేశారు,

అదే పద్ధతిని కొనసాగించాలని ఏపి సమగ్ర శిక్ష, కె.జి.బివి కాంట్రాక్ట్, ఔట్‌సోర్సి ంగ్ ఎంప్లాయిస్ ఉమ్మడి జిల్లా జేఏసి అధ్యక్షులు కె.విజయ్ డిమాండ్ చేశారు. కెజిబివిలు ఏర్పడిన నుంచి ఇప్పటి వరకు లేని విధంగా కొత్త విధానాలు తీసుకొస్తు, మహిళా ఉద్యోగులను తీవ్ర మైన మానసిక ఆందోళనను గురిచేసు_న్నారు. ఇప్పటి వరకు ఏప్రిల్ 30వ తేది ఒక్కరోజు మాత్రమే గ్యాప్ ఇచ్చి, మే ఒకటో తేది నుంచి రెన్యూవల్ యధావిధిగా చేయడం జరిగేది. కెజిబివిలు ఏర్పడిన నుండి అమలు జరుగుతున్న రెన్యూవల్ విధానానికి భిన్నంగా స్టేట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఆదేశాలు ఇవ్వడం అందరినీ బాధిస్తుందన్నారు. అందరినీ రెన్యవల్ చేసే పద్ధతి అమలు చేయకుండా పెర్ఫార్మెన్స్ పేరుతో మహిళా ఉద్యోగులకు నాలుగు రోజులు జీతాలు కట్ చేసే కొత్త పద్ధతిని అవలంభిస్తూ ఆర్థికంగా నష్టాన్ని చేకూరుస్తున్నారు. తక్కువ జీతాలు తీసుకున్న ఉద్యోగులకు నాలుగు రోజులు జీతం కట్ చేయడాన్ని జెఏసి వ్యతిరేకిస్తోందన్నారు. పాత పద్ధతిలాగే ఒక్కరోజు గ్యాప్‌తో రెన్యూవల్ చేయాలని కోరారు.

# రామోజీరావు సేవలు మరువలేనివి

అనంతపురం ఓల్డ్‌టౌన్, జూన్ 10 ప్రభాతవార్త

తెలుగు పత్రికారంగానికి రామోజీరావు అందించిన సేవలు మరువలేనివని సాహిత్య అకాడమీ పురస్కార గ్రహీత డాక్టర్ పి.రమేష్‌నారాయణ పేర్కొన్నారు. సాహిత్యభారతి ఆధ్వర్యంలో సోమవారం ఎస్ఆర్ ఎడ్యుకేషన్ సొసైటీ కార్యాలయంలో రామోజీరావు సంతాపసభ ఏర్పాటు చేశారు. ముందుగా రామోజీరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ పి.రమేష్‌నారాయణ మాట్లాడుతూ తెలుగు పత్రికా రంగంలో రామోజీరావు రాక ముందు, తరువాత అని చెప్పుకునే విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చారని కొనియాడారు. పత్రికారంగంతో పాటు, సినిమా, టెలివిజన్, ఫిల్మ్ డిస్ట్రిబ్యూషన్, మార్గదర్శి వంటి రంగాల్లో విభిన్న రంగాల్లో అనితర సాధ్యమైన విజయాలు ఆయనకే సాధ్యమన్నారు. ముఖ్య ంగా ఆయన డ్రీమ్ ప్రాజెక్ట్ అయిన రామోజీ ఫిల్మ్ సిటీ అంతర్జాతీయ స్థాయి గుర్తింపు పొందిందన్నారు. మాపటేళ సంపాదకులు గాజుల నాగ భూషణ మాటా ్లడుతూ రామోజీరావు పాత్రికేయ ప్రస్థానం నేటి తరం పాత్రికేయులకు పాఠ్యాంశంగా ఉపయోగపడు తుంద న్నారు. విలువలు, క్రమ శిక్షణ, నిరంతర కృషికి ఆయన మారు ేఎరు అని కొని యాడారు. పత్రికారంగంలో ఉన్నత ప్రమా ణాలను నెలకొల్ప డానికి మొద టగా జర్నలిజం స్కూల్ ప్రారంభించిన ఘనత ఆయనకే దక్కు తుందన్నారు. ఆయన మార్గదర్శనంలో శిక్షణ పొంది పాత్రికేయునిగా పనిచేసే అవకాశం రావడం తాను గర్వకారణంగా భావిస్తు న్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఆర్ ఎడ్యుకేషనల్ సొసైటీ అధ్యక్షులు సుంకర రమేష్, సీనియర్ జర్నలిస్టులు గుంటి మురళీకృష్ణ, జివి రమణ, తోటనాగరాజు, శ్రీకాంత్, ఉమర్ ఆలీషా, సాహితీ సమతి జిల్లా అధ్యక్షులు షేక్‌రియాజుద్దీన్, దిభాషా కవి డాక్టర్ జూటూరు షరీఫ్, డి 3 న్యూస్ ఛానెల్ అధినేత దాదు, తదితరులు పాల్గొన్నారు.


రామోజీరావు చిత్రపటంనవద్ద నివాళులు అర్పిస్తున్న దృశ్యం

# బిజెపితోనే దేశాభివృద్ధి సాధ్యం

## - బిజెపి నేత కనంపల్లి చిరంజీవిరెడ్డి


కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డిని సత్కరిస్తున్న చిరంజీవిరెడ్డి

అనంతపురం సిటీ, జూన్ 10 ప్రభాతవార్త

బిజెపితోనే దేశాభివృద్ధి సా ధ్యమవుతుందని బిజెపి అనం తపురం పార్లమెంట్ కన్వీనర్ కనంపల్లి చిరంజీవిరెడ్డి పేర్కొ న్నారు. కేంద్ర మంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టిన కిషన్‌రెడ్డిని అనంతపురం పార్లమెంట్ కన్వీ నర్ కనంపల్లిచిరంజీవిరెడ్డి సోమవారం కలిసి సత్కరించి శుభాకా ంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా చిరంజీవిరెడ్డి మాట్లాడుతూ.. దేశ ప్రజలంతా బిజెపివైపే ఉన్నారన్నారు. కేంద్రంలో ప్రధాన మంత్రి నరేంద్రమోదీ నాయకత్వాన్ని మూడు సార్లు దేశ ప్రజలు ఆకాంక్షించారని, కొనియాడారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మూడోసారి ప్రమాణ స్వీకారం చేయడం కేంద్ర మంత్రిగా కిషన్‌రెడ్డి రెండోసారి ప్రమాణ స్వీకారం చేయడం తెలుగు ప్రజలంతా హర్షించ దగ్గ విషయమన్నారు. బిజెపి నాయకత్వంలో మరో మారు భారతదేశంలో సుప రిపాలన, సంక్షేమ పాలన కొనసాగుతుందని ఆయన ఆకాంక్షించారు. బిజెపి ప్రభుత్వానికి అండగానిలిచిన ప్రజలందరికీ ఆయన ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఎంపి అంబికాకు అభినందనల వెల్లువ


అంబికాను సత్కరిస్తున్న శేఖర్ తదితరులు

హిందూపురం, జూన్ 10 ప్రభాతవార్త

హిందూపురానికి చెందిన అంబికా లక్ష్మినారాయణ అనంతపురం ఎంపిగా గెలుపొందిన అనంతరం తొలిసారి ఇక్కడికి సోమవారం విచ్చేశారు. టిడిపి రాష్ట్ర మాజీ కార్యదర్శి పామిశెట్టి శేఖర్, వైసి చంద్రశేఖర్, తదితరులు బెంగుళూరు వెళ్లి విమానాశ్రయంలో ఘనస్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు. హిందూపురంలోని అంబికా నివాసానికి తెలుగుదేశం, జనసేన పార్టీ నాయకులు, వాల్మీకి సంఘం ప్రతినిధులు తదితరులు పెద్దసంఖ్యలో తరలివచ్చి పూలమాలలు వేసి సన్మానించారు.

# మార్కెట్‌యార్డు వైస్ చైర్మన్ పదవికి రాజీనామా

శింగనమల, జూన్ 10 ప్రభాతవార్త

శింగనమల మార్కెట్‌యార్డు వైస్ చైర్మన్‌గా పని చేస్తున్న మండల పరిధిలోని నాగలగుడ్డం తాండం గ్రామానికి చెందిన గీతాభాయి సోమవారం తన పదవికి రాజీనామా చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఇన్ని రోజులు విధి నిర్వహణలో నాకు సహాయ సహకారాలు అందించిన మార్కెట్ యార్డు అధికారులకు, సిబ ్బందికి, తోటి సభ్యులకు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. మొదటి సారిగా మా పేరు చివర అధికారి హోదా ను, ఒక రాజకీయ గుర్తింపును ఇచ్చిన ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డికి, నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మా వతి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డికి హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు.


గీతాభాయి

# వృద్ధాశ్రమానికి వీల్‌చైర్ వితరణ

అనంతపురం ఓల్డ్‌టౌన్, జూన్ 10 ప్రభాతవార్త

అనంతపురంలోని శ్రీనగర్‌కాలనీలో వున్న తేటి రజనీకాంత్‌నాయుడు తన తండ్రి సుతేటి వెంకటన్ననాయుడు జ్ఞాపకార్థంగా వృద్ధాశ్రమానికి వీల్‌చైర్‌ను విత రణ చేశారు. వీల్‌చైర్‌తో పాటు వాకింగ్ స్టిక్స్‌ను సాయిట్రస్ట్‌కు అందచేశారు. ఈ సందర్భంగా సాయి ట్రస్ట్ అధ్యక్షులు విజయసాయి కుమార్ మాట్లాడుతూ ఈ వీల్‌చైర్‌ను గొట్లూరు బెరకు ఆశ్ర మంలో వృద్ధురాలికి, వాకింగ్ స్టిక్స్ అక్కడ వున్న వృద్ధులకు అందచేస్తామని ఆయన తెలి పారు. ఈ కార్యక్రమంలో వెంకటన్న సతీమణి వెంకట లక్ష్మి, సాయిట్రస్ట్ సభ్యులు నారాయణనాయక్, రాఘవేంద్ర, తదితరులు పాల్గొన్నారు.


వీల్‌చైర్ అందచేస్తున్న దృశ్యం

# ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారం ప్రత్యక్ష ప్రసారం

శింగనమల, జూన్ 10 ప్రభాతవార్త

ఈ నెల 12వ తేదిన రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారం ఉంటుందని, ఎంపిడిఓ బివిరమణ తెలిపారు. ఇందుకోసం మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయం వద్ద ముఖ్యమంత్రి ప్రమాణస్వీకార కార్యక్రమాన్ని లైవ్ ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు. రాష్ట్ర ముఖ్య మంత్రిగా చంద్రబాబునాయుడు ప్రమాణ స్వీకారోత్సవాన్ని ప్రత్యక్ష ప్రసారా న్ని ప్రజలు పెద్ద ఎత్తున తిలకించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.


ఎంపిడిఓ బివి.రమణ

# డ్రైనేజీ కాలువలు శుభ్రం చేయడానికి ప్రత్యేక యంత్రాన్ని పంపిన ఎమ్మెల్యే సురేంద్రబాబు


ప్రత్యేక యంత్రం

కళ్యాణదుర్గం టౌన్, జూన్ 10 ప్రభాతవార్త

తన సొంత ఖర్చులతో మున్సిపాలి టీలో శుభ్రం చేయడానికి ఎమ్మెల్యే సురేంద్రబాబు డ్రైనేజీ కాలువలు శుభ్రం చేయడానికి ప్రత్యేక యంత్రాన్ని పంపి ంచారు. ప్రమాణ స్వీకారం చేయక ముందే ఇంత శ్రద్ధ ఉంది చేశాక ఎలా అభివృద్ధి చేస్తారో మున్సిపాలిటీ ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

# ప్రజా ప్రతినిధులకు ఊడిగం చేయకండి

## - విధులను బాధ్యతగా నిర్వహించండి


మున్సిపల్ కార్మికులతో మాట్లాడుతు న్న ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్

కదిరి, జూన్ 10 ప్రభాతవార్త

మున్సిపల్ కార్యాలయంలో పని చేస్తున్న మున్సిపల్ కార్మికులు ప్రజా ప్రతినిధులకు ఊడిగం చేయకుండా విధులను బాధ్యతగా నిర్వర్తించాలని కదిరి ఎమ్మెల్యే కందికుంట వెం కట ప్రసాద్ పేర్కొన్నారు. సో మవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కార్మికులతో సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

స్థానిక మ ఉన్సిపల్ కార్యాలయంలో విధులు నిర్వర్తిస్తున్న ముగ్గురు సిబ్బంది మున్సిపల్ చైర్‌పర్సన్ నివాసం వద్ద ఊడిగం చేస్తున్నా రని, వారిని వెంటనే విధుల నుంచి తొలగించాలని అధికారులకు తెలియ జేశారు. సేవకులకు ప్రతి కార్మికుడు బాధ్యతతో తమకు కేటాయించిన విధుల ను నిర్వర్తించాలన్నారు. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే ఎంతటివారైనా చర్యలు తప్పవని ఎమ్మెల్యే హెచ్చరించారు. ఎమ్మెల్యేతోపాటు స్థానిక టిడిపి నాయకులు పాల్గొన్నారు.